www.Praja Sangramam.com

# ప్రజా సంగ్రామం

ప్రజల కోసం - ప్రతి అక్షరం

ఎడిటర్ : ప్రసాద్ సగరపు

తెలుగు దిన పత్రిక

**విలేకరులు కావలెను**

సమాజంలో మీ కోసం.. మీరు ప్రశ్నించాలని అనుకుంటున్నారా.. అన్యాయాలను అక్రమాలను వెలుగులోకి తీసుకురావాలి అనుకుంటున్నారా.. ఇంతే కాకుండా సామాజిక నైపుణ్యం.. సాంస్కృతిక అవగాహన..మీ ద్వారా కల్పించాలను కుంటున్నారా.. అయితే అక్షర పంజా విసరడానికి మీ ముందుకు వచ్చింది ప్రజా సంగ్రామం తెలుగు దినపత్రికకు మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలవారు క్రింది నంబరును సంప్రదించగలరు.

**సీనియర్లకు ప్రాదాన్యం**

సంప్రదించవలసిన నెం : 9959818159

సంపుటి :1 సంచిక : 280 | ఆదివారం 19, మే 2024 | హైదరాబాద్ రంగారెడ్డి విజయవాడ, విశాఖపట్నం | పేజీలు : 8 , రూ.5.00

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు.

- అప్పడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు
- అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం
- అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు
- అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం
- పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం
- అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ

పేజీ 5





## యువత ఆలయాలకు రావాలంటే ఆ పని చేయాలి : ఇస్రో చైర్మన్

తిరువనంతపురం : ప్రజా సంగ్రామం

యువత ఆలయాలకు రావాలంటే ఆలయాల్లో తప్పనిసరిగా గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని ఇస్రో చైర్మన్ ఎస్ సోమనాథ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలోని శ్రీ ఉదియనూర్ దేవీ ఆలయంలో ఇస్రో మాజీ ఛైర్మన్ మాధవన్ నయ్యర్ చేతుల మీదుగా ఆయన శనివారం ఓ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా సోమనాథ్ మాట్లాడుతూ.. ఆలయాలు దేవుడిని స్మరించుకునేందుకు వచ్చే వృద్ధులకు మాత్రమే కాకుండా సమాజాన్ని మార్చే ప్రదేశాలుగా మారాలన్నారు. సమాజాన్ని మార్చే శక్తి గుడులకు ఉంటుంది. దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలకు యువతను రప్పించాలి. నా అవార్డు ప్రదాన కార్యక్రమంలో యువత ఎక్కువగా కనిపిస్తారని ఆశించాను. కానీ యువత ఎక్కువగా రాలేదు. వారిని ఆకర్షించడానికి ఆలయాల్లో గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలని సోమనాథ్ సూచించారు.



## తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలు గెలుస్తాం: కిషన్‌రెడ్డి

యాదాద్రి :

తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల్లో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణలో అత్యధిక ఎంపీ స్థానాలను గెలుస్తున్నామని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ గెలిచిందని గుర్తుచేశారు. శనివారం భువనగిరిలో పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్రంలో తమ పార్టీకి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని చెప్పుకొచ్చారు. దేశంలో మేధావులు, విద్యావంతులు బీజేపీకి అండగా ఉన్నారని తెలిపారు. తెలంగాణలో ఏ ఎన్నికలు వచ్చినా ఫలితాలు కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఉంటాయన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేసే శక్తి రేవంత్ రెడ్డికి లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు పార్టీలో ఉండే పరిస్థితి లేదని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ , బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా తమ పార్టీ ఎదుగుతుందన్నారు. బీఆర్ఎస్‌లో గెలిచిన ఎమ్మెల్యేలను కాపాడుకోలేని కేసీఆర్ ఏ విధంగా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతారని కిషన్‌రెడ్డి ప్రశ్నించారు.



## రాముడంటే మాకూ ఇష్టమే.. ప్రియాంక గాంధీ

వార్త 2లో



## ఈ ఎన్నికలతో మోదీ ఫినిష్.. ఇండియా కూటమిదే విజయం : లాలూ యాదవ్

హైదరాబాద్, ప్రజా సంగ్రామం

ఈ లోక్‌సభ ఎన్నికల్లో అంతటా ఇండియా కూటమే విజయ దుందుభి మోగిస్తుందని రాష్ట్రీయ జనతాదళ్ పార్టీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్ అన్నారు. ఈ ఎన్నికలతో 'ప్రధాని నరేంద్రమోదీ ఖతం' అని ఆయన వ్యాఖ్యానించారు. పట్నాలో పార్టీ కార్యాలయానికి వచ్చిన లాలూ యాదవ్‌ను మీడియా పలుకరించడంతో ఆయన పైవిధంగా స్పందించారు. ప్రధాని నరేంద్రమోదీ ఈసారి మళ్లీమళ్లీ బీహార్ చుట్టూ తిరుగుతున్నారని, బీహార్ ఎక్కువ సీట్లు రావనే సందేహం తోనే ఆయన నష్టాన్ని చక్కదిద్దుకునే ప్రయత్నం చేస్తున్నారని లాలూ చెప్పారు. మోదీ పని ఖతం అవుతుందనడానికి ఇదే నిదర్శమని అన్నారు. మోదీ ఎన్ని ప్రయత్నాలు చేసి ఈ ఎన్నికలతో ఆయన ఫినిష్ అని ఆర్జేడీ చీఫ్ వ్యాఖ్యానించారు. ఇండియా కూటమిదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.

## కేబినేట్ భేటి వాయిదా



హైదరాబాద్, ప్రజా సంగ్రామం

రేవంత్ రెడ్డి మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఈ సమావేశానికి ఎన్నికల సంఘం అనుమతి నిరాకరిచండంతో సమావేశాన్ని వాయిదా వేశారు. వాస్తవానికి ఈ కేబినేట్‌లో మొత్తం ఆరు అంశాలను చేర్చారు. ఇందులో ఆదాయ వనరుల పెంపు, రుణ మాఫీ, మేడిగడ్డ రిపేర్లు, విద్యా సంవత్సరంలో తీసుకోవలసిన చర్యలు.. వడ్ల కొనుగోళ్లు, రాష్ట్ర పునర్వ్యభజన అంశాలు, వానా కాలం సీజన్ పంటల ప్రణాళికలపై సహచర మంత్రులతో రేవంత్ చర్చించాల్సి ఉంది. చివరి నిమిషంలో ఎన్నికల సంఘం ఎన్నికల కోడ్ ఉందంటూ తాఖీదు పంపడంతో వాయిదా వేశారు.

## మోదీ తనస్థాయి దిగజారీ మాట్లాడడం మానుకోవాలి.. మంత్రి పొన్నం

హైదరాబాద్, ప్రజా సంగ్రామం

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ప్రధాని మోదీ ప్రధాని జీర్ణించుకోలేకపోతున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు.అయితే ప్రధాని మోదీ ఈ పథకంపై ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. దీనిపై మంత్రి పొన్నం స్పందించారు. ఇలా చిన్న అంశాలపై మాట్లాడి ప్రధాని స్థాయి దిగజార్చవద్దని హితవు పలికారు. "కొన్ని రాష్ట్రాలు అక్కడున్న పరిస్థితుల దృష్ట్యా ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నాయి. ఆర్టీసీలో ప్రయాణానికి .. మెట్రో ప్రయాణానికి సంబంధం లేదు. ఇప్పటికి కూడా మెట్రోలో బోగీలు పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం. మోదీ రాజకీయ లబ్ధికి సంబంధించిన ఆలోచన చేస్తున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బందీ ఉండదు. ఇంకా కొత్త



బస్సులు పెంచి పథకాన్ని మరింత ముందుకు తీసుకుపోతాం. ఉచితంగా బస్సు సౌకర్యం ఇచ్చినంత మాత్రాన ఏదో నష్టం జరుగుతున్నట్లు మాట్లాడటం సరికాదు. ఇలా చిన్న అంశాలపై మాట్లాడి ప్రధానమంత్రి స్థాయి దిగజార్చవద్దు." అని మంత్రి పొన్నం వ్యాఖ్యానించారు.

## ఇంటి నుంచే ఓటు వేసిన మాజీ ప్రధాని మన్మోహన్

న్యూఢిల్లీ,ప్రజా సంగ్రామం

భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్, మాజీ ఉపరాష్ట్రపతి హమీద్ అన్సారీ, బీజేపీ సీనియర్ నేత మురళీ మనోహర్ జోషి ఢిల్లీలో ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికల కోసం ఇంటి నుంచి ఓటు వేశారు. ఈసారి ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ప్రత్యేక ఏర్పాట్లు చేసిన సంగతి తెలిసిందే. 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసేందుకు అవకాశం కల్పించింది. ఈ క్రమంలోనే వాళ్లు ఇంటి నుంచి ఓటు వేశారు. లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నాలుగు దశల పోలింగ్ పూర్తి కాగా.. మిగిలిన మూడు దశల ఓటింగ్‌కు సంబంధించిన ప్రచారం జోరుగా సాగుతోంది. మే 25న ఢిల్లీలో ఆరో దశ పోలింగ్ జరగనుంది. ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఢిల్లీలోని ఎన్నికల సంఘం 85 ఏళ్లు పైబడిన వృద్ధులు, వికలాంగ ఓటర్లకు ఇంటి నుంచే ఓటు వేసే విధానాన్ని ప్రారంభించింది.



పేజీ 2

## హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం..

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మొన్న రాత్రి వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఇక నిన్నటి నుంచి ఎండలు తగ్గాయి. ఇవాళ ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై ఉంది.

## రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారనడం దారుణం

హైదరాబాద్: ప్రజా సంగ్రామం

ప్రధాని మోదీ ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తున్నాడని.. కాంగ్రెస్ వస్తే రామాలయాన్ని బుల్డోజర్‌తో కూల్చేస్తారనడం దారుణమని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. మోదీ విశ్వాసాలను రెచ్చగొట్టుతున్నాడని.. ఆయన తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలన్నారు. రామాలయం దేవాలయ గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయే అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. కోర్టు తీర్పును గౌరవించి హిందువుల మనోభావాలు గౌరవించే విధంగా రామ్‌లల్లా గేట్స్ తెరిచింది రాజీవ్ గాంధీయేనని జీవన్‌రెడ్డి వెల్లడించారు. దేవాలయ గేట్స్ తెరిచినప్పుడు మోదీ ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు.



## ఓటర్లను మోదీ రెచ్చగొడుతున్నారు.. ఈసీ చర్యలు తీసుకోవాలి: ఖర్గే

ముంబై: ప్రజా సంగ్రామం

ప్రధాని నరేంద్ర మోదీ ఓటర్లను రెచ్చగొడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆరోపించారు. భారత కూటమి అధికారంలోకి వస్తే రామ మందిరంపై బుల్డోజర్ నడుపుతారన్న మోదీ వ్యాఖ్యలపై ఎన్నికల కమిషన్ (ఈసీ) చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శనివారం మహారాష్ట్రలోని ముంబైలో 'ఇండియా' బ్లాక్ నేతలు సమావేశమయ్యారు. అనంతరం ఎన్సీపీ (శరద్) చీఫ్ శరద్ పవార్, శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రేతో కలిసి మీడియాతో ఖర్గే మాట్లాడారు. ప్రధాని మోదీ ఓటర్లను రెచ్చగొట్టేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. 'మేం ఇప్పటి వరకు బుల్డోజర్లు వాడలేదు. ప్రధాని స్వయంగా చేస్తున్నారు. ప్రజలను రెచ్చగొడుతున్నారు. రెచ్చగొట్టే ప్రసంగాలు చేసే వారిపై ఈసీ చర్యలు తీసుకోవాలి. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత రాజ్యాంగం ప్రకారం అన్నింటికీ రక్షణ కల్పిస్తాం. మేం రాజ్యాంగాన్ని అనుసరిస్తాం' అని అన్నారు. కాగా, మహారాష్ట్రలో నిజమైన పార్టీలకు కాకుండా బీజేపీకి మద్దతు ఇచ్చే వర్గాలకు పార్టీ గుర్తులను ఈసీ కేటాయించడాన్ని మల్లికార్జున్ ఖర్గే తప్పుపట్టారు. ద్రోహం, కుట్రల ఆధారంగా మహారాష్ట్రలో అక్రమంగా 'మహాయుతి' ప్రభుత్వం ఏర్పడిందని విమర్శించారు. ప్రధాని మోదీ స్వయంగా మద్దతు ఇచ్చారని, ఆయన ఎక్కడికి వెళ్లినా ప్రజల్లో చీలిక తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఖర్గే ఆరోపించారు.



# హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం..

హైదరాబాద్ : ప్రజా సంగ్రామం

హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. మొన్న రాత్రి వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. ఇక నిన్నటి నుంచి ఎండలు తగ్గాయి. ఇవాళ ఉదయం నుంచే ఆకాశం మేఘావృతమై ఉంది. నగర పరిధిలోని మియాపూర్, చందానగర్, శేరిలింగంపల్లి, మేడ్చల్, కండ్లకోయ, దుండిగల్, గండిమైసమ్మ ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. సాయంత్రం వరకు నగరమంతా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. సంగారెడ్డిలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వాన దంచికొట్టింది. పటాన్‌చెరులో కుండపోత వర్షం కురిసింది. సాయంత్రం 6 గంటల లోపు మహ బూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, నల్లగొండ, సూర్యాపేట, వికారాబాద్, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉం దని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు పడే అవకా శం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. రేపటికి బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించనున్నాయి.

# మహిళలకు ఉచిత బస్సు ఇంత అక్కసా

## మోడీ వ్యాఖ్యలపై మండిపడ్డ పొన్నం

హైదరాబాద్,

మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేయడాన్ని ప్రధాని నరేంద్ర మోడీ జీర్ణించుకోలేకపోతున్నారని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఇవ్వడంతో మెట్రో ప్రయాణించే మహిళలు తగ్గిపోతున్నారని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. మోడీ వ్యాఖ్యలపై పొన్న ప్రభాకర్ రీకౌంటర్ ఇచ్చారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేవని, ఇంకా కొత్త బస్సులు తీసుకొచ్చిఈ పథకాన్ని ముందుకు తీసుకెళ్లామన్నారు.కొన్ని రాష్ట్రాలలో అక్కడ ఉన్న పరిస్థితుల ఆధారంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నామని వివరించారు. ఆర్‌టిసిలో ప్రయాణానికి, మెట్రో ప్రయాణానికి సంబంధం లేదని, ఇప్పటికే మెట్రో భోగీలు పెంచమని విజ్ఞప్తి చేశామన్నారు. ప్రధాని మోడీ రాజకీయ లబ్దికి సంబంధించిన ఆలోచన చేయడం సరికాదని పొన్నం ప్రభాకర్ చురకలంటించారు. మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం ఇచ్చినంత మాత్రాన ఎదో నష్టం జరుగుతున్నట్లు మాట్లాడడం సరికాదని హితువు పలికారు. చిన్న చిన్న అంశాలపై మోడీ మాట్లాడి ప్రధాని లాంటి పదవి స్థాయిని తగ్గించుకోవద్దని పొన్నం ఎద్దేవా చేశారు.

# రాకేశ్ రెడ్డి మంచి ప్రజాసేవకుడు

## ఎమ్మెల్సీగా గెలిపించాలని కెటిఆర్ వినతి

హైదరాబాద్,

తెలంగాణకు కావలసింది అధికార స్వరాలు కాదు.. ధిక్కార స్వరాలు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేశ్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ కేటీఆర్ ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి హన్మకొండ జిల్లాలోని ఒక మారుమూల గ్రామంలో సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు. ప్రతిష్టాత్మక బిట్స్ పిలానిలో విద్యాభ్యాసం చేశారు. మేనేజ్‌మెంట్, ఎకనామిక్స్‌లో డ్యూయల్ మాస్టర్స్ డిగ్రీ పొందారు. అమెరికాలో ఏడేళ్ల పాటు పలు అంతర్జాతీయ కంపెనీల్లో ఉద్యోగం చేసిన రాకేష్ రెడ్డి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారని కేటీఆర్ తెలిపారు. అద్భుతమైన వాగ్దాటి, పోరాట పటిమ, ప్రజా సమస్యలపై ప్రశ్నించే తత్వం కలిగిన రాకేష్ రెడ్డి.. సమకాలీన రాజకీయాంశాలపై, ఆర్థిక స్థితిగతులపై ప్రముఖ వార్తా పత్రికల్లో ఆర్టికల్స్ రాయడమే కాకుండా నవశకానికి నాంది, ప్రగతి రథ చక్రాలు, ఫిస్కల్ ఫెడరలిజం, ద డాన్ ఆఫ్ న్యూ ఎరా, తెలంగాణ ఎకానమీ లాంటి పుస్తకాలను రచించారు. సివిల్స్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు ఇండియన్ ఎకానమీ, తెలంగాణ ఎకానమీపై గెస్ట్ లెక్చర్లు కూడా ఇచ్చారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే పేద విద్యార్థుల కోసం రాకేష్ రెడ్డి ఈ–క్లాసెస్ యాప్ అనే ఫ్రీ కోచింగ్ యాప్‌ను రూపొందించి ఉచితంగా అందజేశారు. హన్మకొండలో మెగా జాబ్ మేళాలు నిర్వహించారు. టీవీ చర్చల్లో చురుగ్గా పాల్గొని, విద్యార్థి, నిరుద్యోగ, ఉద్యోగుల సమస్యల, హక్కులపై బలంగా గళం విప్పారు అని కేటీఆర్ గుర్తు చేశారు. కరోనా మహమ్మారి సమయంలో, వరంగల్‌లో వరదలు వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలిచి తన వంతు సహాయాన్ని అందించారు. ఇండస్ ఫౌండేషన్ ద్వారా ఓరుగల్లులో కూచిపూడి, పేరిణి లాంటి నృత్య కళలను, పల్లె సంస్కృతులను, సాహిత్యాన్ని, మన జానపద కళారూపాలను పరిరక్షించడం కోసం ఎంతగానో కృషి చేస్తున్నారు. కేసీఆర్ ఆశీస్సులతో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్న రాకేష్ రెడ్డి.. ఖమ్మం, వరంగల్, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి సరైన చాయిస్. యువకుడు, ఉన్నత విద్యావంతుడు, ప్రశ్నించే తత్వం, లోతైన విషయ పరిజ్ఞానం ఉన్న రాకేష్ రెడ్డిని పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే.. పట్టభద్రుల గొంతుకగా నిలుస్తారు. నిరుద్యోగుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తాడు. ఈ నెల 27న జరిగే ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో మీ మొదటి ప్రాధాన్యత ఓటు రాకేష్ రెడ్డికే వేసి.. వారిని గెలిపించాలని కోరుతున్నాం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# ఫైర్ క్రాకర్ రేవంత్ రెడ్డి

## సోషల్ మీడియాలో రామ్‌గోపాల్ వర్మ కామెంట్

హైదరాబాద్,

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఇంట్రెస్టింగ్ పోస్ట్ పెట్టాడు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రతీ సంవత్సరం దర్శకరత్న దాసరి నారాయణరావు జన్మదినం సందర్భంగా మే 4న డైరెక్టర్స్ డే జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరం కూడా ఘనంగా జరిపేందుకు డైరెక్టర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తోంది. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల ఈ సంవత్సరం మే 4 కాకుండా మే 19న జరుపాలని నిర్ణయించుకున్నారు. ఇందుకోసం డైరెక్టర్స్ అసోసియేషన్ లో ఉన్న కొంతమంది డైరెక్టర్స్ కలిసి ప్రముఖుల వద్దకు స్వయంగా వెళ్లి ఆహ్వానం అందిస్తున్నారు. ఇందులో భాగంగానే తాజాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించేందుకు పలువురు దర్శకులు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి శాలువా కప్పి ఆహ్వానం అందించారు.ఇక్కడ విశేషం ఏంటంటే.. రేవంత్ రెడ్డిని కలవడానికి వెళ్లిన వారిలో దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా ఉన్నారు. సాధారణంగా ఆర్జీవీ ఇలాంటి కార్యక్రమాలకు పెద్దగా ఇంట్రెస్ట్ చూపించడు. అలాంటిది ఆయనే స్వయంగా వెళ్లి ఆహ్వానం అందించడం చర్చనియ్యాంశంగా మారింది. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డితో దిగిన ఫోటోను తన సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తూ.. నా ప్రియ మిత్రుడు, ఫైర్ క్రాకర్ గౌరవనీయులైన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసాను.. అంటూ రాసుకొచ్చారు. ప్రస్తుతం వర్మ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# రాముడంటే మాకూ ఇష్టమే.. ప్రియాంక గాంధీ

హైదరాబాద్ : ప్రజా సంగ్రామం

కాంగ్రెస్ పార్టీ హిందూ వ్యతిరేక పార్టీ అని బీజేపీ చేస్తున్న ఆరోపణలను ప్రియాంక గాంధీ తిప్పికొట్టారు. రామ మందిరం ప్రారంభోత్సవానికి రాని వాళ్లంతా హిందువులు కానట్టేనా? అంటూ ఎదురు ప్రశ్నించారు. ఆఖరి క్షణంలో రాముడిని తలుచుకుంటూ (హేరామ్) అంటూ కన్నుమూసిన గాంధీజీ అనుచరులమని అన్నారు.అలాంటి మమ్మల్ని హిందూ వ్యతిరేకులంటూ మోదీ ఆరోపించడం ఎంతవరకు కరెక్ట్ అని అడిగారు. ఈమేరకు రాయ్ బరేలీలో నిర్వహించిన ఎన్నికల ప్రచార ర్యాలీలో ప్రియాంక ఈ వ్యాఖ్యలు చేశారు.

### హిందూ చాంపియన్లు ఏంచేశారు..?

తమని తాము హిందూ చాంపియన్లమని బీజేపీ వాళ్లు చెప్పుకుంటారని ప్రియాంక గుర్తుచేశారు. అలాంటి పార్టీ ప్రభుత్వం ఉన్న ఉత్తరప్రదేశ్‌లో చాలా గోశాలల పరిస్థితి దయనీయంగా ఉందని, కొన్నిచోట్ల గోమాత కళేబరాలను కుక్కలు పీక్కుతింటున్నాయని ఆరోపించారు. హిందూ వ్యతిరేకులమని మోదీ ఆరోపిస్తున్న కాంగ్రెస్ పార్టీ మాత్రం ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్నపుడు గోశాలల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని గుర్తుచేశారు. పొదుపు సంఘాల మహిళల నుంచి ఆవు పేడను డబ్బులు ఇచ్చి కొనుగోలు చేసిందని, తద్వారా వారిని గోవుల పెంపకం దిశగా ప్రోత్సహించిందని ప్రియాంక చెప్పారు.

### రాయ్‌బరేలీతో అనుబంధం..

రాయ్ బరేలీ నుంచి పోటీ చేస్తున్న సోదరుడు రాహుల్ గాంధీని గెలిపించాలంటూ ప్రియాంక గాంధీ నిత్యం ప్రచారం చేస్తున్నారు. తమ నానమ్మ ఇందిరా గాంధీ, నాన్న రాజీవ్ గాంధీల కాలం నుంచే తమకు రాయ్ బరేలీతో గట్టి అనుబంధం ఉందని గుర్తుచేస్తున్నారు. ఈ ఎన్నికల్లో గెలుపొందాక రాహుల్ గాంధీ కూడా సంప్రదాయాలను పాటిస్తారని చెప్పుకొచ్చారు. ఇక, మోదీ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ.. యూపీఏ హయాంలో తీసుకొచ్చిన రైట్ టు ఫుడ్ యాక్ట్ కింద కేంద్ర ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ చేస్తోందని చెప్పారు.

### అగ్నివీర్ రద్దు చేస్తాం

అయితే, మోదీ మాత్రం ఈ క్రెడిట్ తనదే అన్నట్లు రేషన్ షాపుల్లో తన ఫొటో పెట్టుకుంటున్నాడని విమర్శించారు. యూపీలో నియామక పరీక్షల పేపర్ లీక్ ఘటనలను ప్రస్తావిస్తూ.. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేపర్ లీక్‌లను అరికట్టేందుకు కఠినమైన చట్టాలను తీసుకొస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యపై జీఎస్టీని ఎత్తివేస్తామని, అగ్నివీర్ స్కీమ్‌ను రద్దు చేస్తామని ప్రియాంక గాంధీ పేర్కొన్నారు.

# హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షాలు

## అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ ఆదేశం

## ఉమ్మడి మెదక్, భూపాలపల్లిలో జోరు వాన

## బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్

## వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్,



నగరంతో పాటు పలు తెలంగాణ జిల్లాల్లో మళ్లీ వర్షం మొదలైంది. ఉమ్మడి మెదక్ జిల్లాలో జోరువాన కురిసింది. భూపాలపల్లి జిల్లాలో కూడా మరోమారు వర్షం దంచికొట్టింది. శనివారం మధ్యాహ్నం నగరంలోని పలు ప్రాంతాల్లో చిరుజల్లులతో ప్రారంభమైన వర్షం క్రమంగా ఎక్కువైంది. గచ్చిబౌలి, మాదాపూర్, చందానగర్ , మియాపూర్, కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, అమీన్పూర్ బిహెచ్ఎల్ తదితర ప్రాంతాల్లో వాన పడుతోంది. బషీర్ బాగ్, హిమాయత్ నగర్, అబిడ్స్, నాంపల్లి ప్రాంతాల్లోనూ వర్షం కురిసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్ లో కుండపోత వర్షం కురిసిన సంగతి తెలిసిందే. భారీ వర్షానికి మహానగరంలో జనజీవనం స్థంభించిపోయింది. పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. రోడ్లపై నీరు చేరుకుని చెరువులను తలపించింది. దీంతో వాహనాదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు ముందుకు కదలలేక భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఇక, రాష్ట్రంలోని పలు జిల్లాలోనూ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. దీంతో పంటనష్టం జరిగడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వమే తమను ఆదుకోవాలని వాపోతున్నారు. మరోవైపు రానున్న 5 రోజులపాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాఅలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తోన్న సంగతి తెలిసిందే. మే 23వ తేదీ వరకు కూడా తెలంగాణ, ఏపీలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నెల 22న నైరుతీ బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడే సూచనలు ఉన్నాయి. అల్పపీడనం బలపడి మే 24 నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉంది. కోస్తాంధ్ర, రాయలసీమ మీదుగా శ్రీలంక వరకు ఉపరితల ద్రోణి ఆవరించింది. సముద్రమట్టానికి 3.1 కి.మీ. ఎత్తున ఉపరితల ద్రోణి కొనసాగుతోంది. తమిళనాడులోని ఉత్తర ప్రాంతాల వరకు ఉపరితల ఆవర్తనం విస్తరించింది. ఈ నెల 23వ తేదీ వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ అండమాన్ సముద్రంలో నైరుతీ రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. బంగాళాఖాతంలో ఆగ్నేయ ప్రాంతాలపై నైరుతీ రుతుపవనాలు విస్తరించ నున్నట్లు వాతావరణ శాఖ పేర్కొంది.

# సిఎం రేవంత్‌తో సినీ దర్శకుల భేటీ

## డైరెక్టర్స్‌డే సెలబ్రేషన్స్‌కు ఆహ్వానం

## బృందంతో కలసిని వారిలో రామ్‌గోపాల్ వర్మ

హైదరాబాద్,

ఆదివారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్‌ను తెలుగు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ ఘనంగా నిర్వహించబోతోంది. ఈ వేడుక రావాల్సిందిగా అసోసియేషన్ సభ్యులు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానం అందజేశారు. అసోసియేషన్ అధ్యక్షుడు వీరశంకర్, వైస్ ప్రెసిడెంట్ వశిష్ట, దర్శకులు అనిల్ రావిపూడి, హరీశ్ శంకర్ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఆహ్వానాన్ని అందజేశారు. డైరెక్టర్స్ డే సెలబ్రేషన్స్ వేడుకకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తానని చెప్పినట్లు ఫిలిం డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు. తెలుగు ఫిలిం ఇండస్ట్రీ అభివృద్ధి కోసం రేవంత్ రెడ్డికి మంచి విజన్ ఉందని, ప్రపంచ సినిమాకు టాలీవుడ్ హబ్‌గా మారేలా చేద్దామని సీఎం చెప్పినట్లు టీఎఫ్‌డీఏ అధ్యక్షుడు వీరశంకర్ తెలిపారు. వీర శంకర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి గారిని నేను, హరీశ్ శంకర్, అనిల్ రావిపూడి, వశిష్ట కలిశాం. ఐదు నిమిషాలు మాట్లాడాలని కోరితే.. సుమారు గంట సేపు మాతో మాట్లాడారు. సినిమా ఇండస్ట్రీ గురించి సీఎం మాట్లాడటం చాలా సంతోషంగా అనిపించింది. చిత్ర పరిశ్రమ అభివృద్ధి గురించి సీఎం గారి విజన్‌కు ఆశ్చర్యం వేసింది. ప్రపంచ సినిమా హబ్‌గా టాలీవుడ్ మారాలని, ఆ దిశగా ప్రభుత్వం సహకారం అందిస్తుందని చెప్పారు. వరల్డ్ క్లాస్ ఫిలిం ఇనిస్టిట్యూట్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేస్తే బాగుంటుందని సూచించాం. డైరెక్టర్స్ డేను ప్రపంచమంతా గుర్తుపెట్టుకునేలా ఈ ఈవెంట్ చేస్తున్నాం. సీఎం తప్పకుండా వస్తామని మాటిచ్చారు' అని చెప్పారు. ఇదిలావుంటే సిఎం రేవంత్‌ను దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కూడా కలిశారు.

# ఉత్తరాంధ్ర పర్యటనలో సిఇసి ముఖేశ్ కుమార్ మీనా

## ఆంధ్రావర్సిటిలో స్ట్రాంగ్ రూమ్‌ల పరిశీలన

## మూడంచెల భద్రత కొనసాగించాలని ఆదేశం

విశాఖపట్టణం,

:రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ముఖేష్ కుమార్ మీనా రెండు రోజుల ఉత్తరాంధ్ర పర్యటన కొనసాగుతోంది. విశాఖ ఆంధ్రా యూనివర్శిటీలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌లను జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్‌తో కలిసి ఆయన పరిశీలించారు. అన్ని రకాల భద్రతా ప్రమాణాలు పాటించాలని, పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త వహించాలని జిల్లా అధికారులకు మీనా సూచించారు. విశాఖపట్టణం పార్లమెంటుతో పాటు, ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన స్టాం÷–రగ్ రూమ్‌లను తనిఖీ చేశారు. అక్కడ పరిస్థితులను గమనించారు. తలుపులకు వేసిన తాళాలను, వాటికున్న సీళ్లను సునిశితంగా పరిశీలించారు. అన్ని చోట్లా సీసీ కెమెరాలు ఉన్నాయా లేదా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నారా లేదా అనే అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. తనిఖీ అనంతరం లాగ్ బుక్‌లో సంతకం చేశారు. మూడెంచల భద్రతను పాటించాలని, ఇక్కడి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్‌కు సూచించారు. అనధికార వ్యక్తులను స్టాం÷–రగ్ రూమ్‌లు ఉన్న ప్రాంతంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరాదని చెప్పారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం అన్ని రకాల జాగ్రత్తలు వహించాలన్నారు. పర్యటనలో భాగంగా అక్కడి పరిస్థితులను, జిల్లా యంత్రాంగం తరపున చేపట్టిన చర్యలను సీఈవోకు కలెక్టర్, పోలీసు కమిషనర్ వివరించారు. విశాఖ నుంచి ఎన్నికల అధికారి శ్రీకాకుళం వెళ్ళారు. రేపు విజయనగరం జిల్లాల్లో పర్యటిస్తారు.

# ఎన్నికల హింసపై సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ దర్యాప్తు

## డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో భేటీ

అమరావతి,

ఏపీలో ఎన్నికలకు ముందు, తర్వాత జరిగిన హింసాత్మక ఘటనలపై ఈసీ ఆదేశాల మేరకు ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. హింసాత్మక ఘటనలపై సిట్ విచారణ జరుపుతోంది. డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో సిట్ సారథి వినీత్ బ్రిజ్ లాల్ భేటీ అయ్యారు. సుమారు 30 నిమిషాల పాటు సమావేశం జరిగింది. ఇప్పటికే పోలింగ్ అనంతరం హింస జరిగిన ప్రాంతాలకు సిట్ టీమ్స్ వెళ్లినట్టు డీజీపీకి సిట్ సారథి వినీత్ తెలిపారు. ఇప్పటి వరకు అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో నమోదైన ఎఫ్‌ఐఆర్‌లను సిట్ ముందు పరిశీలించనుంది. ఎఫ్‌ఐఆర్‌లలో ఉన్న సెక్షన్లు సరిపోతాయా, లేకా సెక్షన్లు మార్చాలా అని సిట్ నిర్ణయం తీసుకోనుంది.ప్పటి వరకు కేసులు పెట్టక పోతే కొత్తగా కేసులు నమోదు చేయించనుంది సిట్ బృందం. కేసులు నమోదు చేసిన తర్వాత దర్యాప్తు పురోగతి పరిశీలించి అరెస్టులపై ఆరా తీయనుంది. ఎప్పటికప్పుడు సిట్ పనితీరు డీజీపీకి అందించేలా ఏర్పాట్లు చేశారు. అనంతరం నివేదికను ఎన్నికల సంఘానికి సిట్ అందజేయనుంది.

# కేబినేట్ భేటీకి ఇసి అనుమతి నిరాకరణ

## ఎమ్మెల్సీ ఎన్నికలపై ప్రభావం ఉంటుందని వెల్లడి

హైదరాబాద్,

తెలంగాణ కేబినెట్ సమావేశానికి కేంద్ర ఎన్నికల సంఘం బ్రేక్ వేసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన శనివారం సాయంత్రం కేబినెట్ భేటీ కానుందని రెండు రోజుల క్రితం ప్రభుత్వం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఏపీ, తెలంగాణ మధ్య విభజన వివాదాలు, రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై చర్చించేందుకు మంత్రి మండలి సమావేశం కావాలని నిర్ణయించింది. అయితే, ఓ వైపు లోక్ సభ ఎన్నికల కోడ్, మరోవైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల పక్రియ సాగుతోన్న నేపథ్యంలో ఈసీ కేబినెట్ భేటీకి అనుమతి నిరాకరించింది. ఎమ్మెల్సీ ఎన్నికను ప్రభావితం చేసే అవకాశం ఉందంటూ ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నెల 27న ఖమ్మం – వరంగల్ – నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించిన పోలింగ్ జరగనుంది. అటు, లోక్ సభ ఎన్నికల ఓట్ల లెక్కింపు జూన్ 4న జరగనుంది. అనంతరం ఓట్ల లెక్కింపు ముగియనుంది. ఈ క్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికను దృష్టిలో పెట్టుకుని కేబినేట్ భేటీకి అనుమతి నిరాకరించింది.

# కోదండరామ స్వామి ఆలయంలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు

### కీర్తిశేషులు యర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం భారీ అన్నదానం

### నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు యర్ర శ్రీనివాసరావు






**కోదాడ**

కోదాడ పట్టణంలోని కోదండరామ స్వామి ఆలయంలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజులు వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి కుంకుమార్చనలు మంగళ నీరాజనం మంత్ర పుష్పాల ప్రత్యేక పూజలు వేద పండితులు శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. మహిళలు పూజా కార్యక్రమాలకు పెద్ద ఎత్తున పోటెత్తారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు ఎర్ర వెంకటనారాయణ జ్ఞాపకార్థం ఆయన ధర్మపత్ని ఎర్ర భారతమ్మ వారి కుమారులు ఎర్ర శ్రీనివాసరావు ఎర్ర చంద్రశేఖర్ కుటుంబ సభ్యులు జ్యోతి వశిష్ట గాయత్రి అనూష విదిజ్ఞ చారు ఆ హాసినీల ఆధ్వర్యంలో భారీ అన్నదానం నిర్వహించారు. ఇట్టి అన్నదాన కార్యక్రమాన్ని మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందారావు టి పి సి సి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి పాల్గొని ప్రారంభించారు నాగు బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ ట్రస్ట్ సౌజన్యంతో కన్యకా పరమేశ్వరి అమ్మవారి పుట్టినరోజు వేడుకలు పూజా కార్యక్రమాలు ఘనంగా జరిగాయి పూజలలో పాల్గొన్న మహిళా భక్తులకు పూజా సామాన్లు లలితా సహస్రనామ పుస్తకములు నాగ బండి వీరయ్య భద్రమ్మ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఫ్రీగా అందజేశారు ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు వంగవీటి రామారావు ప్రగతి నాగేశ్వరరావు పాల్గొన్న సభ్యులు బిక్కుమళ్ళ నాగభూషణరావు కనుమర్లపూడి శ్రీనివాసరావు సత్యసాయి సేవా సమితి సభ్యులు కిరోసిన్ రేషన్ డీలర్లు భక్తులకు సహాయ సహకారాలు అందించారు ఆలయ ధర్మకర్త సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్న పట్టించుకోని అధికారులు

**శేరిలింగంపల్లి**

ప్రజలు వందల ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోని శేరిలింగంపల్లి తహసీల్దార్ తీరు మరియు ఎచ్ ఎం డి ఎ అధికారుల అలసత్వం ఎలాంటి ఎన్.వో.సి లేకుండానేఅనుమతులు జారీ చేసినజోనల్ సి. పి తీరుతో గత వందల సంవత్సరాల నుండి ఆగిన ప్రభుత్వ భూములు 100 101 సర్వే నంబర్లలో మియాపూర్ డివిజన్ పరిధిలోని స్టాలిన్ నగర్ కు ఆనుకొని ఉన్న ప్రశాంత్ నగర్ కాలనీలో ఇప్పుడు అక్రమార్కుల చేతిలో ఈ తతంగం జరుగుచున్నది ఇవి ప్రభుత్వ భూములు అని ఎవరిని అడిగినా చెబుతారు కానీ అధికారులు మాత్రం సరియైన పరిశీలన చేయకుండానే తప్పుడు పత్రాలతో వచ్చిన వారికి ఎలాంటి ఎన్ .ఓ. సి లేకుండా అనుమతులు ఇవ్వడం జి ఎచ్ ఎం సి సిటీ ప్లానర్ కి చెల్లింది వారి సమన్వయ లోపంతో ఒకరి పైన ఒకరు చెప్పుకుంటూ ప్రభుత్వ భూమి అక్రమార్కుల చేతిలో బలి అయిపోతున్న గాని పట్టించు కోవడం లేదు ప్రభుత్వ భూములు అక్రమనకు గురవుతున్నాయని ఫోన్ చేసి మరియు వాట్సాప్ ద్వారా తెలియజేసిన గాని ఎలాంటి స్పందన ఉండదు అధికారులు ఇలాగే సమన్వయ లోపంతో ముందుకెళ్తే వచ్చే తరాలకు ప్రభుత్వ భూములు మౌలిక సదుపాయాలకు ఉండవు దయచేసి జిల్లా కలెక్టర్ మరియు ఆర్ డి ఓ ఇట్టి విషయం పైన స్పందించి అధికారులను సమయాత్తా పరిచి నిజ నిర్ధారణ చేసి ప్రభుత్వ భూమిని



కాపాడి ఇట్టి భూమిని ఆక్రమించిన వారి పైన చర్యలు తీసుకొని ఫిర్యాదులు చేసిన గాని పట్టించుకోని ప్రభుత్వ అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న వారి పట్ల కూడా కలెక్టర్ ఆలోచించి వారి పైన కూడ చర్యలు తీసుకోవాలని ప్రజల కోసం ప్రజల పక్షాన కోరడం జరుగుతుంది అని బి.అర్. ఎస్ పార్టీ నాయకులు మిద్దెల మల్లారెడ్డి అన్నారు.

# ప్రతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థికి ఉచితంగా యూనిఫామ్ అందజేత

### గోపాలపురం కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.

### జూన్ 5 నాటికి ప్రతి ఒక్క విద్యార్థికి ఒక్క జత అందజేయుటకు చర్యలు.

### 53, 234 మంది విద్యార్థులకు రెండు జతలు.

### జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు.



**సూర్యాపేట,**

ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ అందజేసినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు . శనివారం సూర్యాపేట జమ్మిగడ్డ లో గల గోపాలపురం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. జూన్ 5వ తేదీ కల్లా ప్రతి విద్యార్థికి ఒక జత అందజేస్తున్నట్లు కలెక్టర్ కలెక్టర్ పేర్కొన్నారు. ఇక్కడ 2255 మంది పిల్లలకు యూనిఫార్మ్ కుట్టి అందజేయనున్నట్లు ఏపీ డి రామ్ సురేష్ కలెక్టర్కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహిళా స్వశక్తి కుట్టు కేంద్రాల ఏర్పాటు చేసింది అలాగే ఎస్ హెచ్ జి మహిళల ద్వారా నే స్కూల్ యూనిఫామ్స్ కుట్టించి ప్రభుత్వ పాఠశాలలకు సప్లై చేయడం జరుగుతుందని, దీనివల్ల మహిళలు అర్థికంగా అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా స్వయం శక్తి ద్వారా పిల్లల యొక్క యూనిఫార్మ్స్ ను కుట్టించడం జరుగుతుందని దీనివల్ల మహిళలు ఉపాధి కొరకు బయటకు వెళ్లే అవసరం లేకుండా మంచి అవకాశం ప్రభుత్వం కల్పించిందని అందరూ సద్వినియోగం చేసుకొని, నాణ్యమైన మెటీరియల్ వాడుతూ యూనిఫామ్ కుట్టాలని కలెక్టర్ తెలిపారు. కేంద్రంలో యూనిఫార్మ్స్ కుడుతున్న ఫాజియా ,అన్నపూర్ణ లో కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశం ప్రభుత్వం కల్పించడం వలన ఎంత ఉపాధి పొందుతున్నారో అడిగి తెలుసుకున్నారు. జిల్లాలోని 53,234 విద్యార్థులకు జూన్ 12 నాటికి రెండు జతలు యూనిఫార్మ్స్ 1, 0 6, 4 6 8 యూనిఫార్మ్స్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా అందజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, అడిషనల్ డిఆర్డిఓ సురేష్,డిపిఎం ఆంజనేయులు, ఏపీఎం వెంకయ్య, సీసీలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొనరు.

# కోడిరెక్క ఉమా శంకర్ సార్ లాంటి విద్యావేత్త చట్టసభల్లో ఉండాలి

### -ఈ తరం యువకులు ఒక అవకాశాన్ని కల్పించాలి

### -లక్ష్మణ్ పీడియస్ యూ జిల్లా ప్రెసిడెంట్



**ఖమ్మం/**

ఖమ్మం జిల్లా విద్యార్థుల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి కోడిరెక్క ఉమా శంకర్ కి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ కమ్యూనిస్టు భావజాలం కలిగిన వ్యక్తి తెలంగాణ ఉద్యమకారుడు విద్యావేత్త కోడిరెక్క ఉమా శంకర్ లాంటి మంచి వ్యక్తులు చట్ట సభల్లో ఉండాలని ఆశించారు.ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ తో చెప్పి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయించాలని తెలియచేశారు. సోషల్ మీడియాలో ఉమా సర్ కి అనుకూలంగా ప్రచారం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సాధిక్ వంశీ మరి కొంతమంది విద్యార్థులు పాల్గొన్నారు.

# పదవితో ఆయనకు పని లేదు ఆపదలో సహాయం చేయడం ఆయన గుణం

### -మరొక్కసారి దాన గుణాన్ని చాటిన పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి




**ఖమ్మం/**

ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో ఇటీవల గడ్డి మందు తిని దాదాపు 200 పైన గొర్రెలు మృతి చెందాయన్న విషయం పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కి తెలియగానే వెంటనే స్పందించి బాధితులతో వీడియోకాల్ మాట్లాడి వారికి తక్షణ సహాయంగా ఒక్కో గొర్రెకు రూ. 1000/- చొప్పున సుమారుగా 2 లక్షల రూపాయలు ప్రకటించారు. ప్రభుత్వం నుండి ఒత్తిడిచేసి సహాయం అందేవిధంగా చూస్తానని భవిష్యత్తులో అండాగా వుంటానని హామీ ఇచ్చారు.దీంతో కంధాళ ధాన గుణంతో భాధిత కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నాలాలు ఎప్పటికప్పుడు డిసిల్టేషన్ చేయండి సిబ్బందికి ఆదేశాలిచ్చిన బల్దియా కమిషనర్ అశ్విని తానాజి వాకడే




**వరంగల్,**

జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ అశ్వినీ తానాజీ వాఖేడే క్షేత్ర స్థాయిలో అధికారులతో కలిసి గ్రేటర్ వరంగల్ పరిధిలోని కాకతీయ డిగ్రీ కళాశాల సమీపంలో, హంటర్ రోడ్ జూ పార్క్ ఎదురుగా, నంది హిల్స్,దర్గా ఖాజీపేట రైల్వే ట్రాక్ ,ప్రెసిడెన్సీ స్కూల్ హన్మకొండ, గుండ్ల సింగారం, తదితర ప్రాంతాల్లో నాలాల డిసిల్టేషన్, పారిశుధ్యాన్ని పరిశీలించి సమర్ధ నిర్వహణకు అధికారులను ఆదేశించారు. కార్యక్రమం సంబంధిత శానిటేషన్ సిబ్బంది తదతరులు పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి..

### రామన్నపేట సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్.



**నకిరేకల్**

బ్యాంకు సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రామన్నపేట సహకార బ్యాంకు మేనేజర్ ఉప్పల రవీందర్ కుమార్ కోరారు. శనివారం స్థానిక మండల పరిధిలోని జనంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు ద్వారా పది నిమిషాల్లోనే నూతన ఖాతాలను తెరవటం తో పాటుగా ఎటువంటి డిపాజిట్ లేకుండా లాకర్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.1 గ్రామ్ కు 50,000 లోన్ ఇవ్వడం జరుగుతుందని బంగారు తాకట్టుకు 20 లక్షల వరకు లోన్ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు. దాంతోపాటుగా భూమి తనకాపై విద్యార్థుల పై చదువులకు, కోళ్ల పెంపకం, డైరీ ఫార్మ్స్, ట్రాక్టర్, తోటల పెంపకం, హౌసింగ్ లోన్ లు ఇవ్వనున్నట్లు తెలిపారు. బ్యాంకులో లోన్ పొందిన రైతులు క్రాప్ లోన్సులు రెన్యువల్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సాంబయ్య, సంఘ కార్యదర్శి జంగారెడ్డి, సిబ్బంది హనుమంతు, శ్రీనివాస్ సాలయ్య, లింగస్వామి బాలయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.ఎం.పీ పి.ఎం.పీ డాక్టర్లపై దాడులు ఆపండి

**శేరిలింగంపల్లి**

తెలంగాణ ఐక్య పట్టణ గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపి వైద్య సంఘం ఆధ్వర్యంలో వారి సమస్యలను సభాపతి గడ్డం ప్రసాద్ కి వినతి పత్రం ద్వారా సమర్పించారు సానుకూలంగా స్పందించిన సభాపతి త్వరలో మీ సమస్య పరిష్కరిస్తామని హామీ



ఇవ్వడం జరిగింది. ఈ విషయంపై ఆర్ఎంపీ, పి.ఎం.పి లు ఎవరు అధైర్య పడకూడదు అని ముఖ్యమంత్రి దృష్టి కీ తీసుకువెళ్ళి ఈ సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. డాక్టర్ రమేష్ ఆర్ ఎంపీ పి ఎంపీ డాక్టర్ల సమస్యలు వివరిస్తూ మేము తెలంగాణ రాష్ట్రంలో మినిమం 40 వేల మందిని ఉన్నాము. ప్రతి గవర్నమెంటు రైడింగ్ ల పేరుతోటి నిద్ర లేకుండా చేస్తున్నారు. దయచేసి మా మీద రైడింగ్ లు ఆపండి. మేము గ్రామీణ ప్రాంతాలలో తాతల నాటి నుండి 20, 30 రూపాయల నుంచి పేద ప్రజలకు వైద్యం చేస్తున్నాము. మేము ఆబార్షన్లు చేయట్లేదు డెలివరీలు చేయట్లేదు ,కుట్లు వేయట్లేదు, ఓన్లీ ఫస్ట్ ఎయిడ్ ఇంజక్షన్లు కంపల్సరీ ఇవ్వడం జరుగుతుంది. గ్రామీణ ప్రాంతాలలో అత్యవసర సేవలో మేమే ముందుండి వైద్యం అందిస్తున్నాము. మా ఆర్ఎంపీ, పిఎంపి డాక్టర్లకు సర్టిఫికెట్లు ఇప్పించగలరని కోరుకుంటున్నాము మరియు ట్రైనింగ్ కూడా ఇప్పించగలరు. వైయస్సార్ గవర్నమెంట్ లో ట్రైనింగ్ తో పాటు, సర్టిఫికెట్లు కూడా రెడీ చేయడం జరిగింది, జీవో కూడా పాస్ చేయడం జరిగింది,

ప్రజా సంగ్రామం

**సంపాదకీయం...**

# వ్యవసాయ విద్యుత్- కొత్త డిస్కాం- పర్యవసానాలు



కమిషన్ ఇచ్చిన చార్జీల ఉత్తర్వు ప్రకారం 2024-25లో రాష్ట్రంలో వ్యవసాయానికి ఉచిత విద్యుత్‌కు 11299 మి.యూ అవసరం. ఎల్.టి, హెచ్.టి కేటగిరీలలో వ్యవసాయానికి, అనుబంధ కేటగిరీలకు కలిపి మొత్తం 18279 మి.యూ అవసరం. కమిషన్ నిర్ధారణ ప్రకారం డిస్కాంలకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లభించే సంప్రదాయేతర, ఆర్.ఇ 17578 మి.యూ. ఇందులో సెప్టెంబరు నుండి వచ్చే ఏడాది మార్చి వరకు 'సెకి' నుండి లభించే సౌర విద్యుత్ 3204 మి.యూ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో లభించే జల విద్యుత్ కలిపి ఇది 21452 మి.యూ అని కమిషన్ నిర్ధారించింది. 'సెకి' సరఫరా చేసే విద్యుత్‌తోనే వ్యవసాయానికి ఉచిత విద్యుత్ అవసరాన్ని తీర్చాలంటే కొత్త డిస్కాంకు 2026-27 నుండే సాధ్యమవుతుంది. రాష్ట్రంలో మొత్తం వ్యవసాయ, దాని అనుబంధ కేటగిరీలను కొత్త డిస్కాం పరిధిలోకి తెస్తే, దానికి ఇంకా అదనంగా విద్యుత్ అవసరమవుతుంది. కొత్త డిస్కాం కింద చేయబోయే ఏర్పాటును బట్టి ప్రస్తుత డిస్కాంలపై దాని ప్రభావం ఎలా ఉంటుందనేది పరిశీలించాల్సి వస్తుంది. ప్రస్తుత డిస్కాంల కిందనున్న కేటగిరీలను కొత్త డిస్కాం పరిధిలోకి తీసుకు వచ్చిన మేరకు ప్రస్తుత డిస్కాంల డిమాండు తగ్గుతుంది. ఆ మేరకు పంపిణీ నష్టాలు కూడా తగ్గి, అవి కొనుగోలు చేసే ఆర్.ఇ శాతంగా పెరుగుతుంది. 2027-28 నుండి ప్రస్తుత మూడు డిస్కాంలు కనీసం ఏ మేరకు ఆర్.ఇ కొనుగోలు చేసి తీరాల్సి వస్తుందనేది ఆ సంవత్సరం నుండి అమలులోకి వచ్చే విధంగా భవిష్యత్‌లో కమిషన్ జారీ చేసే ఆర్‌పిపిఓపై ఆధారపడి ఉంటుంది.

కొత్త డిస్కాం పరిధిలోకి తెచ్చే కేటగిరీల డిమాండు మేరకు ప్రస్తుత డిస్కాంల డిమాండు తగ్గుతుంది. ఆ విధంగా మిగులు విద్యుత్ పెరిగిన మేరకు థర్మల్ విద్యుత్ ఉత్పత్తిని తగ్గించి, ఆ మేరకు కొనుగోలు చేయని విద్యుత్‌కు స్థిర చార్జీల భారాన్ని మూడు డిస్కాంల వినియోగదారులపై మోపాల్సి వస్తుంది. 17000 మి.యూ సౌర విద్యుత్‌ను కొత్త డిస్కాంకు బదిలీ చేశాక, ప్రస్తుత మూడు డిస్కాంల పరిధిలో అమలులో ఉన్న పిపిఎల ప్రకారం సగటున యూనిట్ విద్యుత్ కొనుగోలు వ్యయం పెరుగుతుంది. దానితో పాటు మూడు విద్యుత్ పంపిణీ కంపెనీల పరిధిలోని కేటగిరీల వినియోగదారులకు యూనిట్‌కు కాస్ట్ ఆఫ్ సర్వీస్ (సిఒఎస్) పెరుగుతుంది. తత్ఫలితంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన సబ్సిడీగాని, చార్జీలుగాని, రెండూగాని పెరుగుతాయి. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పొందుతున్న వినియోగదారులకు ఏ ప్రాజెక్టుల నుండి ఎంత విద్యుత్‌ను ఏ ధరలకు కొంటున్నారు? ఏ డిస్కాం ద్వారా విద్యుత్ సరఫరా చేస్తున్నారనే వాటి వల్ల ఉచిత విద్యుత్ విధానం కొనసాగినంత కాలం తేడా ఏమీ ఉండదు. అయితే, విద్యుత్ పంపిణీ ప్రైవేటీకరణ, నేరుగా ప్రయోజనం బదిలీ (డిబిటి) అమలు జరిగితే పర్యవసానాలు ఎలా ఉంటాయనేది చూడాలి. ప్రైవేటు డిస్కాంలను మోడీ ప్రభుత్వ విధానం ప్రకారం అనుమతిస్తే, వాటి పరిధిలో వ్యవసాయ వినియోగదారులకు విద్యుత్ పంపిణీ చేయాల్సిన బాధ్యత కొత్త డిస్కాం ఏర్పాటు వల్ల వాటికి ఉండదు. అధిక లాభాలు వచ్చే ప్రాంతాల, కేటగిరీల వినియోగదారులు ప్రైవేటు డిస్కాంల పరిధిలోకి వచ్చే మేరకు ప్రస్తుత మూడు డిస్కాంల డిమాండు ఆ మేరకు తగ్గి, మిగులు విద్యుత్, దానితో ముడిపడిన భారాలు వినియోగదారులకు పెరుగుతాయి. క్రాస్ సబ్సిడీ ఆదాయం, లాభాలు తగ్గుతాయి. మెరిట్ ఆర్డర్ డిస్పాచ్ సూత్రం ప్రకారం ప్రధానంగా ఎ.పి జెన్కో థర్మల్ ప్రాజెక్టుల విద్యుత్ ఉత్పత్తి తగ్గించాల్సి వస్తుంది. జెన్కో, డిస్కాంలకు సిబ్బంది అవసరం తగ్గి, వారి ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. అవి ఆర్థిక సంక్షోభంలో పడే ముప్పు ఏర్పడుతుంది.

కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ 2005 జూన్ 8న జారీ చేసిన విద్యుత్ నిబంధనల ప్రకారం, సిఇఆర్‌సి నిర్ణయించిన చార్జీలను రాష్ట్ర కమిషన్ మార్చగూడదు. సిఇఆర్‌సి నిర్ణయించిన చార్జీలను పరిగణించి సంబంధిత ప్రాజెక్టు నుండి డిస్కాంలు విద్యుత్ కొనుగోలు చేయవచ్చా అనేది రాష్ట్ర కమిషన్ నిర్ణయించవచ్చు. అయితే 'సెకి' విషయంలో సిఇఆర్‌సి చార్జీలను నిర్ణయించక ముందే ఎపిఇఆర్‌సి డిస్కాంలు ఆ విద్యుత్ కొనుగోలుకు ఒప్పందం చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. సెయిల్ పి1 నుండి 625 మె.వా విద్యుత్ కొనుగోలుకు కమిషన్ షరతులతో కూడిన అనుమతి ఇచ్చిన తీరును గత జనవరి 29న జరిగిన బహిరంగ విచారణలో మేము ప్రశ్నించగా, కొత్తగా విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునే ముందు తమ అనుమతి పొందాలని గత కమిషన్ ఆదేశం జారీ చేసిందని, ఆ ఆదేశం చట్ట విరుద్ధమైనదని కమిషన్ చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. అయితే, ఆ ఆదేశం ఉన్నది గనుక దాని ప్రకారం 'సెయిల్' నుండి విద్యుత్ కొనుగోలుకు షరతులతో కూడిన అనుమతి ఇచ్చామని ఆయన చెప్పారు. గత కమిషన్ ఇచ్చిన ఆదేశం చట విరుద్ధమైనపుడు, ప్రస్తుత కమిషన్ దానిని పాటించకుండా, విద్యుత్ కొనుగోలు ఒప్పందం చేసుకునేందుకు కమిషన్‌లో ముందస్తు అనుమతి డిస్కాంలకు అవసరం లేదని ఆదేశం ఇచ్చేందుకు అడ్డంకి ఏమీ లేదు. డిస్కాంలు కమిషన్‌లో పిపిఎ, సంబంధిత ప్రాజెక్టు పెట్టుబడి వ్యయం, చార్జీలు, ఆ విద్యుత్ అవసరాన్ని వివరిస్తూ, సంబంధిత పత్రాలతో పిటిషన్ దాఖలు చేసినపుడే, కమిషన్ వాటిని తన వెబ్‌సైట్లో ఉంచి, ఆసక్తిగల వారి నుండి నివేదనలను ఆహ్వానించి, వాటిపై బహిరంగ విచారణ జరిపి, ఉత్తర్వులు ఇచ్చే విధానం 25 ఏళ్ళుగా అమలు జరుగుతున్నది. సెయిల్, సెకి వ్యవహారాలు దానికి విరుద్ధంగా ఉన్నాయి. 'సెకి' వ్యవహారానికి సంబంధించిన పత్రాలను, ఒప్పందాలను బహిర్గతం చేయకుండా, బహిరంగ విచారణలు జరపకుండా కమిషన్ పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజల భాగస్వామ్యం సూత్రాలకు తిలోదకాలిచ్చింది.

## ఎవరెస్ట్ మసాలాలపై నేపాల్‌లో నిషేధం




**నేపాల్ :**

భారత్‌కు చెందిన మసాలాల కంపెనీలు ఎవరెస్ట్, ఎండిహెచ్ లను నేపాల ప్రభుత్వం బ్యాన్ చేసింది. వీటిలో హానికరమైన రసాయనాలు ఉన్నాయని ఇటీవలే వార్తలు వచ్చిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో ఇటీవల సింగపూర్, హాంకాంగ్‌లలో ఎండిహెచ్-ఎవరెస్ట్ మసాలాలను బ్యాన్ చేశారు. ఇప్పుడు తాజాగా %ొ% ఎవరెస్ట్, ఎండిహెచ్ మసాలా దినుసుల దిగుమతులపై నిషేధం విధించినట్లు నేపాల్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ప్రతినిధి మోహన్ కఅష్ణ మహారాజన్ ప్రకటించారు.

## భారత వృద్ధి రేటు 7 శాతం ..అంచనాలను సవరించిన ఐరాస

**ఐరాస :**

భారత ఆర్థిక వఅద్ధి రేటు అంచనాలను ఐక్యరాజ్య సమితి సవరిస్తూ దాదాపు 7 శాతానికి పెంచింది. ప్రభుత్వ పెట్టుబడులు, ప్రైవేటు వినిమయం పెరగడమే అందుకు కారణమని తెలిపింది. 2024లో భారత్ 6.9 శాతం, 2025లో 6.6 శాతం వఅద్ధిరేటును నమోదు చేస్తుందని ఐరాస అంచనా వేసింది. బహిర్గత డిమాండ్ తక్కువగా ఉంటుందని.. దీనివల్ల సరుకుల ఎగుమతిలో వఅద్ధి దెబ్బతింటుందని తెలిపింది. అదే సమయంలో ఔషధ, రసాయన ఎగుమతులు బలంగా పుంజుకుంటాయని పేర్కొంది. జనవరిలో 2024 భారత వఅద్ధిరేటును ఐరాస 6.2 శాతంగా పేర్కొంది. దాన్ని ఇప్పుడు 0.7 శాతం పెంచడం విశేషం. 2025 అంచనాలను మాత్రం సవరించలేదు. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం 2023 నాటికి 5.6 శాతం నుంచి 2024లో 4.5 శాతానికి దిగొస్తుందని ఐరాస నివేదిక అంచనా వేసింది. దక్షిణాసియా ప్రాంతవ్యాప్తంగా ఇదే ధోరణి ఉంటుందని తెలిపింది. ద్రవ్యోల్బణం గరిష్ఠంగా ఇరాన్‌లో 33.6 శాతం, మాల్దీవుల్లో అత్యల్పంగా 2.2 శాతంగా నమోదవుతుందని అంచనా వేసింది. బంగ్లాదేశ్, భారత్‌లో ఆహారపదార్థాల ధరలు కొంత తగ్గినప్పటికీ.. ఇంకా అధిక స్థాయిల్లోనే ఉన్నాయని తెలిపింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ 2024లో 2.7 శాతం, 2025లో 2.8 శాతం వఅద్ధిరేటును నమోదు చేస్తుందని ఐరాస అంచనా వేసింది. 2024 అంచనాలను 0.3 శాతం పెంచడం విశేషం. అమెరికా సహా బ్రెజిల్, భారత్, రష్యా వంటి వర్ధమాన దేశాల్లో బలమైన వఅద్ధే అంచనాలను పెంచడానికి దోహదం చేసిందని తెలిపింది. అధిక ద్రవ్యోల్బణంతో ఆఫ్రికా, లాటిన్ అమెరికా, కరీబియన్ దేశాలు తక్కువ వఅద్ధిరేటుకు పరిమితం కానున్నాయని ఐరాస వెల్లడించింది.



# విమాన ప్రయాణీకుల రద్దీ పెరిగింది : ఇక్రా నివేదిక



**న్యూఢిల్లీ :**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా విమాన ప్రయాణీకుల రద్దీ 40.7-41.8 కోట్లకు చేరుతుందని రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. అదే సమయంలో విమాన సంస్థల ఆదాయాలు 15-17 శాతం పెరుగుతాయని చెప్పింది. ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఏఏఐ) అధీనంలోని విమానాశ్రయాలతోపాటు ఢిల్లీ, హైదరాబాద్, కోచి అంతర్జాతీయ విమానాశ్రయాలను నమూనాగా తీసుకుని ఇక్రా ఈ నివేదిక విడుదల చేసింది.

## కరోనా తరువాత విమాన ప్రయాణాలు పెరిగాయి

ఇక్రా నివేదిక ప్రకారం%ొ% కరోనా కంటే ముందు నమోదైన విమాన ప్రయాణాలతో పోలిస్తే 10 శాతం అధికంగా ఫ్లైట్‌జర్నీ చేస్తున్నారు. మార్చి 2024 తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో 37.6 కోట్ల మంది విమానాల్లో ప్రయాణించారు. విమానాల రద్దీ ఏటా 8-11 శాతం పెరుగుతోంది. 2023 క్యాలెండర్ ఏడాదిలో అంతర్జాతీయ ప్రయాణికుల రద్దీలో భారత్ వాటా 4.2 శాతంగా ఉంది. 2019లోని 3.8 శాతంతో పోలిస్తే అధికం. 2023లో గ్లోబలగా ప్రయాణికుల రద్దీ 96 శాతం పుంజుకుంది. అదే భారత్‌లో మాత్రం 106 శాతం రికవరీ అయింది. దేశీయంగా కొత్త మార్గాలు, విమానాశ్రయాల సంఖ్య పెరగడంతో ఇది సాధ్యపడినట్లు ఇక్రా తెలిపింది. ఇక్రా కార్పొరేట్ రేటింగ్స్ వైస్ ప్రెసిడెంట్ వినరు కుమార్ మాట్లాడుతూ %ొ% విరామం కోసం, వఅత్తి వ్యాపార అవసరాల రీత్యా ప్రయాణాలు అధికంగా చేస్తున్నారని అన్నారు. కొత్త గమ్యస్థానాలకు విమాన సర్వీసులు ప్రారంభం కావడమూ కలిసొస్తుందన్నారు.

# విదేశీ ఇన్వెస్టర్లకు 'ఎన్‌డిఎ' భయాలు

**రూ.30వేల కోట్లు ఉపసంహరణ**

**ఒక్క నెలలోనే వెనక్కి..**

**ముంబయి :**

భారత్‌లో ఎన్‌డిఎ ఆశించిన స్థాయిలో సీట్లు రాకపోవచ్చనే అంచనాలు విదేశీ ఇన్వెస్టర్లలో ఆందోళనలు పెరిగాయి. దీంతో ఇక్కడి స్టాక్ మార్కెట్లలోని ఈక్విటీల్లోని పెట్టుబడులను పెద్ద సంఖ్యలో ఉపసంహరించుకుంటున్నారు. ఎన్నికల రిస్కుల ఆందోళనతో కేవలం ఒక్క నెలలలోనే అంటే మేలో ఇప్పటి వరకు 3.5 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.30వేల కోట్ల) పెట్టుబడులను గ్లోబల్ ఇన్వెస్టర్లు వెనక్కి తీసుకున్నారని బ్లూమ్‌బర్గ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జూన్ 2023 తర్వాత ఇవే అత్యధిక ఉపసంహరణలు అని వెల్లడించింది. ఇక్కడి పెట్టుబడులను చైనాకు తరలించుకుపోతున్నారని తెలిపింది. ప్రధాని నరేంద్ర మోడీ తక్కువ ప్రగతి, కీలకమైన ఆర్థిక సంస్కరణలను చేపట్టే అతని సామర్థ్యం పరిమితి తగ్గుతుందనే అంచనాల్లో భారత ఈక్విటీ మార్కెట్లు అనిశ్చిత్తిని ఎదుర్కొంటున్నాయని బ్లూమ్‌బర్గ్ పేర్కొంది. "భారత్‌లో ప్రస్తుత ఎన్నికల చుట్టూ ఉన్న రిస్కులు పెరిగాయి. అయితే చైనాలో ప్రతికూలత భయపడినంత ఏమి లేదనే సంకేతాలు ఉన్నాయి." అని న్యూయార్క్‌లోని ఏరియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఎల్ఎల్‌సిలో పోర్ట్‌ఫోలియో మేనేజర్ క్రిస్టీన్ ఫిల్‌పాట్స్ పేర్కొన్నారు. భారత్‌లో జూన్ 1న పోలింగ్ ముగియనుంది. జూన్ 4న ఓట్లను లెక్కించనున్న విషయం తెలిసిందే.




ప్రజా సంగ్రామం

**బిజినెస్..**

# నిరుద్యోగ తాండవం

**మార్చి త్రైమాసికంలో 6.7 శాతానికి చేరిక**

**యువతలో ఏకంగా 17 శాతం**

**పిఎల్‌ఎఫ్ఎస్ డేటా వెల్లడి**

**న్యూఢిల్లీ :**

దేశంలో నిరుద్యోగం తాండవం చేస్తోంది. నేషనల్ స్టాటిస్టికల్ ఆఫీస్ (ఎన్ఎస్ఒ) విడుదల చేసిన పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పిఎల్ఎఫ్ఎస్) గణంకాల ప్రకారం.. ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో దేశంలో నిరుద్యోగ రేటు 6.7 శాతానికి ఎగిసింది. ఇంతక్రితం డిసెంబర్ ముగింపు నాటికి ఇది 6.5 శాతంగా నమోదయ్యింది. మోడీ సర్కార్ హయంలో ఉపాధి కల్పన తగ్గిందనడానికి ఈ ప్రభుత్వ గణంకాలే నిదర్శనం. ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ నిలిచిందని.. త్వరలోనే జపాన్, జర్మనీని దాటి మూడో స్థానంలోకి చేరుకోనుందని మోడీ అనుచర వర్గం చేస్తోన్న ప్రకటనలకు ఉద్యోగాల కల్పనకు పొంతన లేకుండా ఉంది. సాధారణంగా ఆర్థిక వ్యవస్థ పెరిగినప్పుడూ.. ఉద్యోగాల సృష్టి జరగాలి. కానీ ఎన్ఎస్ఒ గణంకాలు ఆందోళన కలిగించేలా నిరుద్యోగం ఉంది. ప్రభుత్వంలోని కీలక శాఖ ఎన్ఎస్ఒ మే 17న విడుదల చేసిన గణంకాల ప్రకారం.. గడిచిన జనవరి_ మార్చి త్రైమాసికంలో కరెంట్ వీక్లీ స్టేటస్ (సిడబ్ల్యుఎస్) ప్రకారం.. 15 ఏళ్లు పైబడిన వారిలో నిరుద్యోగం 6.8 శాతంగా చోటు చేసుకుంది. ఇదే త్రైమాసికంలో మహిళల్లో నిరుద్యోగం రేటు స్వల్పంగా 8.5 శాతానికి తగ్గింది. పురుషులలో నిరుద్యోగిత రేటు గడిచిన త్రైమాసికంలో 5.8 శాతం నుండి 6.1 శాతానికి పెరిగిందని పిఎల్ఎఫ్ఎస్ డేటా వెల్లడించింది. 15-29 ఏళ్ల యువత నిరుద్యోగిత రేటు 17 శాతానికి చేరింది. డిసెంబర్ త్రైమాసికంలో ఇది 16.5 శాతంగా ఉంది. 2024 మార్చి త్రైమాసికంలో పట్టణ జనాభాలో పని చేసే లేదా ఉపాధిని కోరుకునే వ్యక్తుల వాటా 50.2 శాతానికి చేరింది. ఇంతక్రితం ఇది 49.9 శాతంగా ఉంది. కాగా.. పట్టణ జనాభాలో స్వయం ఉపాధి కూడా 40.6 శాతానికి తగ్గింది. అంతక్రితం డిసెంబర్ త్రైమాసికంలో ఇది 40.5 శాతంగా ఉంది. పిఎల్ఎఫ్ఎస్ ప్రకారం.. 2024 జనవరి %-% మార్చి కాలంలో పట్టణ ప్రాంతాల్లో 15 ఏళ్లు పైబడిన వారిలో నిరుద్యోగం స్వల్పంగా 6.8 శాతానికి తగ్గింది. 2023 మార్చి-జనవరిలో ఇది 6.7 శాతంగా ఉంది. దేశంలో ముఖ్యంగా యువతలో నిరుద్యోగం అమాంతం పెరుగుతోందని ముంబయి కేంద్రంగా పని చేస్తోన్న సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకనామీ (సిఎంఐఇ) ఈ ఏడాది జనవరిలో ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. 2023 అక్టోబర్ నుంచి డిసెంబర్ త్రైమాసికంలో 20-24 ఏళ్ల మధ్య యువతలో నిరుద్యోగం 44.49 శాతానికి ఎగిసినట్లు వెల్లడించింది. ఇదే సమయంలో 25-29 ఏళ్ల యువతలో 13.35 శాతంగా ఉన్న నిరుద్యోగ రేటు.. 2024 డిసెంబర్ త్రైమాసికంలో 14.33 శాతానికి ఎగిసి.. మూడున్నరేళ్ల గరిష్ట స్థాయికి.. అంటే కోవిడ్ నాటి స్థాయికి ఎగిసినట్లు విశ్లేషించింది. 30-34 మధ్య యువతలో నిరుద్యోగం 2.06 శాతం నుంచి 2.49 శాతానికి పెరిగి.. రెండున్నరేళ్ల గరిష్ట స్థాయికి ఎగిసింది.

# కాళేశ్వరంపై ఎన్‌డిఎస్‌సి నివేదికపై సిఎం మంత్రులతో చర్చ

ఇసి అనుమతి కోసం రాత్రి 7గంటల వరకు ఎదురుచూపులు

సచివాలయంలోనే సిఎం,మంత్రులు, సిఎస్,అధికారులు

సోమవారం వరకు అనుమతి కోసం ఎదురు చూడాలని నిర్ణయం

లేకపోతే మంత్రులతో కలసి ఢిల్లీలో ఇసిని కలుస్తామన్న సిఎం రేవంత్

రైతులు, రుణమాఫీ తదితర అంశాలపై చర్చించాలనుకున్నట్లు వెల్లడి

హైదరాబాద్,

ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో రైతుల సంక్షేమం, అత్యవసరమైన అంశాలపై చర్చించలేకపోయామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈసీ నుంచి అనుమతి ఎప్పుడు వస్తే.. అప్పుడే కేబినేట్ భేటీ జరపాలని ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకున్నారు. సోమవారం లోపు ఈసీ నుంచి అనుమతి రాకపోతే, అవసరమైతే మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలిసి అనుమతి కోరుతామని చెప్పారు. ఇసి అనుమతి లేని కారణంగా తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం వాయిదా పడింది. ఎన్నికల కమిషన్ నుంచి అనుమతి రాకపోవడంతో కేబినెట్ భేటీని రద్దు చేశారు. శనివారం సాయంత్రం మంత్రివర్గం సమావేశమై పలు కీలక నిర్ణయాలు తీసుకోవాలని భావించింది. ఇందుకు సంబంధించిన అజెండాను కూడా సీఎస్ సిద్ధం చేశారు. కానీ, ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో సీఎం రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు సచివాలయం నుంచి తిరిగి వెళ్లి పోయారు. ఈసీ అనుమతి వచ్చినప్పుడే కేబినెట్ భేటీ నిర్వహించాలని నిర్ణయించారు. ఎల్లుండి లోపు ఈసీ అనుమతి రాకపోతే మంత్రులతో కలిసి దిల్లీ వెళ్లి ఈసీ అనుమతి కోరాలని సీఎం నిర్ణయించారు. లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులో ఉండటంతో పాటు, నల్గొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న ఉండటంతో కేబినెట్ సమావేశానికి ఈసీ అనుమతించలేదని సమాచారం. శనివారం మధ్యాహ్నం కేబినేట్ సమావేశం నిర్వహించేందుకు సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. కానీ ఒక వైపు లోక్‌సభ ఎన్నికల కోడ్, మరో వైపు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో కేబినెట్ సమావేశానికి అనుమతించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఈసీని కోరింది. కానీ శనివారం రాత్రి వరకు ఈసీ నుంచి అనుమతి



రాలేదు. ఈసీ నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో కేబినెట్ భేటీ నిలిచిపోయింది. ఈసీ నుంచి ఏ క్షణమైన అనుమతి వస్తుందని మంత్రులు అందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి ఉన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో పాటు అన్ని విభాగాల అధికారులు కేబినేట్ భేటీకి హాజరయ్యేందుకు ఆఫీసులకు చేరుకున్నారు. కానీ రాత్రి 7 గంటల వరకు ఈసీ నుంచి స్పందన లేకపోవటంతో కేబినెట్ భేటీ జరగలేదు. దీంతో చేసేదిలేక సీఎంతో పాటు మంత్రులు వెనుదిరిగి వెళ్లారు.రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళిక, రైతులకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసుకుంది. కానీ తెలంగాణ కేబినేట్ సమావేశం వాయిదా పడింది. ఈసీ స్పందించకపోవడంతో మంత్రివర్గ సమావేశాన్ని వాయిదా వేసినట్లు సర్కార్ తెలిపింది. ఇదిలావుంటే పర్మిషన్ పై క్లారిటీ రాకపోవటంతో.. సెక్రటేరియట్ లో ఇరిగేషన్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశానికి మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, కొండా సురేఖ సహా.. ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఎన్డీఎస్ఏ రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టుపై సమావేశంలో చర్చించినట్లు సమాచారం. అయితే, ఈ సమీక్ష అనంతరం కొద్దిసేపు వేచి చూసిన సీఎం, మంత్రులు.. అప్పటికీ ఈసీ నుంచి క్లారిటీ ఇవ్వకపోవడంతో సచివాలయం నుంచి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఈసీ నుంచి అనుమతి రాకపోవడంతో కొన్ని కీలక అంశాలను చర్చించలేకపోయామన్నారు. కేబినెట్ భేటీపై సోమవారం లోగా ఈసీ అనుమతి కోసం వేచి చూస్తామన్నారు. అవసరమైతే.. మంత్రులతో కలిసి ఢిల్లీ వెళ్లి కేంద్ర ఎన్నికల సంఘాన్ని కలుస్తామని సీఎం చెప్పారు.

# దాడులపై సిట్‌కు టిడిపి ఫిర్యాదు

30 ఘటనలకు సంబంధించిన వివరాలు అందచేత

అమరావతి, తిరుపతి, తాడిపత్రి, అనంతపురం, పల్నాడు ప్రాంతాల్లో జరిగిన దాడులపై సిట్ ఉన్నత అధికారులకు తెలుగుదేశం పార్టీ నేతలు ఫిర్యాదు చేశారు. దాడులకు సంబంధించి వివరాలను సాక్షాధారాలతో సీట్ అధికారులకు అందజేసినట్లు టీడీపీ సీనియర్ నేత వర్లరామయ్య తెలిపారు. మొత్తం 30 ఘటనలకు సంబంధించిన వివరాలు తమ రిప్రజెంటేషన్‌లో పొందుపరిచామని చెప్పారు. తప్పు చేసిన వారు ఎంతటివారినైనా వదిలే ప్రసక్తి లేదన్న సిట్ అధికారి వినీత్ బ్రిజల్ చెప్పారని అన్నారు. చాలాకాలం తర్వాత స్వేచ్ఛగా డీజీపీ కార్యాలయానికి వచ్చామని చెప్పారు. ఇప్పటివరకు డీజీపీ కార్యాలయం వైసీపీ కార్యాలయం అనే భావన ఉండేదన్నారు. వైసీపీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, కేతిరెడ్డి పెద్దారెడ్డి, చెవిరెడ్డి మోహిత్ రెడ్డితో పాటు అల్లర్లకు కారకులైన వారిపై చర్యలు తీసుకుని వైసీపీ నాయకులు పేరు మోసిన దొంగల ముఠా అని విమర్శించారు. వైసీపీ నాయకులు ఎవరైతే అరాచకాలు చేశారో వారు రాష్ట్రం దాటి పారిపోయారని వర్ల రామయ్య ఆరోపించారు.

# బలమైన ప్రభుత్వంతోనే శత్రుదేశాలకు వణుకు

అప్పుడే మనవైపు కన్నెత్తి చూడాలంటే ఆలోచిస్తారు

అయోధ్య, కాశ్మీర్ సమస్యలను పరిష్కరించాం

అధికారం కోసం కాంగ్రెస్ ఆచరణసాధ్యం కాని హామీలు

అవి అమలు చేస్తే దేశం దివాళా తీయడం ఖాయం

పదేళ్లలో మా లక్ష్యం ఎంత బలంగా ఉందో చాటాం

అంబాలా, ముంబై ప్రచారంలో ప్రధాని మోడీ

అంబాలా/ముంబై,

కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉండాల్సిన అవసరాన్ని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీనొక్కిచెప్పారు. కేంద్రంలో బలమైన ప్రభుత్వం ఉంటే శత్రువు మనపై ఏది చేయాలన్నా ఒకటికి వంద సార్లు ఆలోచిస్తాడని అన్నారు. ఎన్నికల ఘట్టం చివరిదశకు చేరుకుంటున్న వేళ ప్రధాని మోడీ ప్రచారంలో దూసుకుపోతున్నారు. హర్యానాలోని అంబాలో జరిగిన



ఎన్నికల ర్యాలీలో మోదీ శనివారంనాడు ప్రసంగించారు. ఆరో విడత ఎన్నికల్లో భాగంగా హర్యానాలోని 10 లోక్‌సభ స్థానాలకు మే 25న పోలింగ్ జరుగనుంది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ..దేశంలో బలమైన ప్రభుత్వం ఉంటే, శత్రువులు మనపై ఏది చేయడానికైనా ముందు వందసార్లు ఆలోచిస్తారు. పాకిస్థాన్ 70 ఏళ్ల నుంచి భారతదేశానికి ఇక్కట్లపాలు చేస్తోంది. వాళ్లకు చేతిలో బాంబులు ఉన్నాయి. ఇవాళ వాళ్ల చేతుల్లో భిక్షాపాత్ర ఉంది. బలమైన ప్రభుత్వం అనేది ఉంటే శత్రువులు వణుకుతారని మోదీ తన ప్రసంగంలో పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌ను ప్రస్తావిస్తూ, అక్కడి పరిస్థితిని బలహీన ప్రభుత్వం ఉంటే మార్చగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయాన్ని ఓసారి గుర్తుచేసుకుంటే హర్యానాలోని వీరమాతలు రేయింబవళ్లు ఆందోళనతో ఉండేవారనీ, ఈరోజు పదేళ్లుగా అవన్నీ ఆగిపోయాయని చెప్పారు. బలమైన మోదీ ప్రభుత్వం 370వ అధికరణ అనే గోడను కూల్చేసిందని, కశ్మీర్ అభివృద్ధి దిశగా పయనిస్తోందని తెలిపారు. జూన్ 4వ తేదీన ఫలితాలు వెలువడడానికి మరో 17 రోజులే ఉన్నాయని, నాలుగు విడతల పోలింగ్‌లో ఇండియా కూటమి ఎత్తులను ప్రజలు చిత్తుచేశారని అన్నారు. దేశభక్తి నరనరాల్లో ఉన్న రాష్ట్రం హర్యానా అని, దేశవ్యతిరేక శక్తులు ఏవో ఇక్కడి ప్రజలకు బాగా తెలుసునని అన్నారు. ప్రజల కలలు పండించడమే తన రిజల్యూషన్ అని, అదే తన గ్యారెంటీ అని మోదీ హామీ ఇచ్చారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంగా రేయింబవళ్లు పనిచేస్తానని, వికసిత్ భారత్‌కు పేదలు, యువకులు, మహిళలు, రైతులు నాలుగు మూల స్తంభాలని చెప్పారు. నా దేశం, నా హిందుస్థాన్ బలపడాలనే ఆలోచనతో ఈ నాలుగు స్తంభాలను పటిష్టం చేస్తానని అన్నారు. ఇకపోతే తరవాత మహారాష్ట్రలో పర్యటించారు. కాంగ్రెస్ చెబుతున్న మేనిఫెస్టోలోని హామీలు అమలు చేస్తే భారత్ దివాళా తీయడం ఖాయమని ప్రధాని మోదీ విమర్శించారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన శనివారం ముంబయిలో పర్యటించారు. ప్రతిపక్ష ఇండియా కూటమి ముంబయికి నమ్మకద్రోహం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ మేనిఫెస్టోని మావోయిస్టుతో పోల్చిన ఆయన.. దాన్ని అమలు చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ పతానావస్థకు చేరుతుందని చివరకు భారత్ దివాళా తీస్తుందని విమర్శించారు. మనుగడే కష్టంగా మారిన కాంగ్రెస్ ఇష్టానుసారంగా హామీలు ఇస్తోంది. దేవాలయాల్లో బంగారం, మహిళల మెడలో మంగళసూత్రాలపై ఆ పార్టీ కన్ను పడింది. 50 శాతం వారసత్వ పన్ను విధానాన్ని అమలు చేయాలని భావిస్తోంది. ప్రజల ఆస్తిని ఎక్స్ రే తీసి, ఓట్ జిహాద్ గురించి మాట్లాడే వారి ఓటు బ్యాంకుకు అప్పగిస్తోంది. పది సంవత్సరాల పాలనాకాలానికి సంబంధించిన రిపోర్ట్ కార్డు, 25 సంవత్సరాల దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం నా వద్ద ఉన్న ప్రణాళికలు ఒక వైపు, పదుల సంఖ్యలో ప్రధాని అభ్యర్థులు ఉన్న ఇండియా కూటమి మరో వైపు నిలబడ్డాం. ప్రజలు ఎటు వైపు ఉండాలో ఇప్పటికే తేల్చేశారు. అయోధ్యలో రామమందిర నిర్మాణం, జమ్ముకశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దైనా అతి కష్టంతో కూడుకున్న పనులు. వాటిని మా హయాంలో పూర్తి చేయగలిగాం. ఇవన్ని మీ విలువైన ఓటుని సరైన నాయకత్వానికి అప్పగించడం వల్లే అయ్యాయి. మరోసారి బీజేపీ సర్కార్‌ని ఆశీర్వదించండని ప్రధాని మోదీ ఓటర్లను కోరారు.

# అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలి

తక్షణమే నష్టపరిహారం చెల్లించాలి.

నష్టపోయిన పంటలను అధికారులు వెంటనే అంచనా వేయాలి.

సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్

ప్రజా సంగ్రామం, సూర్యాపేట టౌన్:

గత మూడు రోజుల నుండి జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వైపరీత్యం కారణంగా అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన సిపిఎం పార్టీ జిల్లా కేంద్ర కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత మూడు రోజులుగా సూర్యాపేట జిల్లాలో విస్తారంగా కురుస్తున్న అకాల వర్షాల మూలంగా ఐకెపి కేంద్రాలలో, వ్యవసాయమార్కెట్ లలో ఉన్న ధాన్యం పూర్తిగా తడిసి పోయిందనిఆవేదన వ్యక్తం చేశారు.



తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతుధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వరికి ఎకరాకు 30 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం వెంటనే చెల్లించాలని కోరారు. వరి పంటతో పాటు జిల్లా వ్యాప్తంగా పండ్ల తోటలు విస్తారంగా ఉన్నాయని ముఖ్యంగా ఇటీవల వరుసగా వస్తున్న గాలి దుమ్ముల మూలంగా మామిడి, సపోటా, బొప్పాయి, తదితర పంటలు ఈదురు గాలులకు నేలమట్టమై తీవ్ర నష్టం వాటిలిందని అన్నారు. ప్రభుత్వం వెంటనే అధికారులను నష్టపోయిన వరి, ఇతర పండ్ల తోటల రైతుల వివరాలు సేకరించి తగిన విధంగా నష్టపరిహారం చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరారు. ప్రభుత్వం రైతుల పట్ల సానుకూలంగా స్పందిస్తున్నందున ప్రభుత్వ అధికారులు సమగ్ర దర్యాప్తు చేసి నష్టపోయిన పంటలను అంచన అధికారులు వేసి ప్రభుత్వానికి అందించాలని రాతపూర్వక నివేదిక అందజేయాలని కోరారు. తడిసిన ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేసి రైతులను కాపాడాలని ఆయన అన్నారు. సన్న రకం దొడ్డు రకం అని తేడా లేకుండా రూ.500 రూపాయలు బోనసును వెంటనే అందజేయాలని అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లా పల్లి నరసింహారావు, వేల్పుల వెంకన్న, దండ వెంకటరెడ్డి, కొప్పుల రజిత, వీరబోయిన రవి, మేకన బోయిన శేఖర్, ఎల్గూరి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం

అధికార కాంగ్రెస్ పార్టీ అక్రమాలు

బిఆర్ఎస్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు

వరంగల్,

బియ్యం టెండర్లలో భారీ కుంభకోణం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ సీనియర్ నేత పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. సివిల్ సప్లై డిపార్ట్ మెంట్ టెండర్లలో భారీగా అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించారు.అధికార కాంగ్రెస్ నేతలు చేతి వాటంతో టెండర్లు నిర్వహిస్తున్నారని విమర్శించారు. శనివారం బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వంపై సుదర్శన్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు.సీఎం రేవంత్‌రెడ్డి, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ వాటా పేరుతో మిల్లర్లను దోపిడీ చేస్తున్నారని.. ఇందులో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఉన్నారని ఆరోపించారు. ప్రభుత్వ హాస్టళ్లకు సన్న బియ్యం టెండర్లలో కుంభకోణం జరిగిందని చెప్పారు. ఈ ప్రభుత్వం రైస్ మిల్లర్లను వేధిస్తోందన్న ÷ర్ అయ్యారు. ఢిల్లీకి, ముఖ్యమంత్రి పేషీకి మూటలు పంపించేందుకు డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు.బహిరంగ మార్కెట్లో సన్న బియ్యం కిలో ధర 42రూపాయలు ఉందని.. కానీ 57రూపాయలు టెండర్ కోట్ చేయడంలో మతలబు ఏంటి? అని ప్రశ్నించారు. పది పైసల తేడాతో నాలుగు ప్రైవేట్ కంపెనీలు టెండర్లు దక్కించుకున్నాయని ఆరోపణలు చేశారు. ఇందులో వెయ్యికోట్ల కుంభకోణం జరిగిందని.. ఈ విషయంపై అధికారులు జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారెంటీలను అమలు చేయకుండా మీనామేషాలు లెక్కిస్తోందని ధ్వజమెత్తారు. అకాల వర్షాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని.. రేవంత్ ప్రభుత్వం సంరక్షణ చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తోందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అత్యధిక స్థానాలు గెలుస్తోందని పెద్ది సుదర్శన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.



# అకాల వర్షాలతో చల్లబడ్డ వాతావరణం

## సూర్యతాపం నుంచి ప్రజలకు ఉపశమనం

హైదరాబాద్,

తెలుగు రాష్ట్రాల్లో సూర్యతాపం తగ్గింది. అడపాదడపా అకాల వర్షాలతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. వారం రోజుల వరకు ఉక్కపోతతో చంపేసిన వాతావరణం ఇప్పుడు కాస్త శాంతించింది. మూడు రోజుల నుంచి సాయంత్రం వేళలలో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో ఉక్కపోత ఉన్నప్పటికీ గతంలో ఉన్న వేడి మాత్రం లేదు. ఐఎండీ సూచినల ప్రకారం మరో నాలుగు రోజుల పాటు ఇదే వాతావరణం ఉంటుంది. ఞాయలసీమకు ఆనుకొని ఉత్తర తమిళనాడు మీదుగా ఆవర్తనం ఏర్పడింది. దీని కారణంగా ఛత్తీస్‌గడ్ నుంచి ద్రోణి విస్తరించి ఉంది. దీని కారణంగా వర్షాలు పడే ఛాన్స్ ఉంది. నాలుగు రోజుల పాటు వర్షాలు పడొచ్చిన వాతావరణ శాఖ తెలిపింది.వర్షాలు కురిసే అవకాశం ఉన్న ప్రాంతాలు: తూర్పుగోదావరి, పార్వతీపురం, పశ్చిమగోదావరి, కోనసీమ, బాపట్ల, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, తిరుపతి, చిత్తూరు, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, శ్రీసత్యసాయి జిల్లా, అనంతపురం, నంద్యాల కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో వర్షాలు పడతాయి. ఉరుములు మెరుపులు, పిడుగులతో కూడిన వర్షాలు పడతాయి. గురు శుక్రవారం కూడా బాపట్ల, గుంటూరు, కృష్ణా, ప్రకాశం, సత్యసాయి, నంద్యాల, అన్నమయ్య, చిత్తూరు, ప్రకాశం జిల్లాల్లో 131 సెంటీమిటర్ల నుంచి 43 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదు అయింది. యరో రెండు రోజుల పాటు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ చెబుతోంది. తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. మధ్యప్రదేశ్‌కు ఆనుకొని ఉన్న సైక్లోనిక్ సర్క్యులేషన్, చత్తీస్‌గఢ్, తమిళాడు మధ్య ఉన్న మరో ఆవర్తనం కారణంగా తెలంగాణలో వాతావరణం చల్లబడింది. కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు మరికొన్ని ప్రాంతాల్లో కుండపోత వర్షాలు కురుస్తున్నాయి. ఎల్లో అలర్ట్ జారీ చేసిన జిల్లాలు:- గద్వాల్ జిల్లా, ములుగు, భూపాలపల్లి, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, ఖమ్మం, నల్గొండ, సూర్యపేట, జనగామ, భువనగిరి, రంగారెడ్డి, నాగర్ కర్నూల్, వనపర్తి శుక్రవారం వర్షాలు కురిసిన ప్రాంతాలు:- నాగర్ కర్నూలు, జయశంకర్, సిద్దిపేట, ఆసిఫాబాద్, గద్వాల్, కరీంనగర్, భూపాలపల్లి, హనుమకొండలో జోరు వానలు కురిశాయి. రాష్ట్రవ్యాప్తంగా 1.71 సెంటీమీటర్ల వర్షపాతం పడినట్టు వాతావరణ శాఖ వెల్లడించింది. రెండు రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో తెలంగాణ వ్యాప్తంగా ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత 37.8 డిగ్రీలు నమోదు అవ్వగా... కనిష్ట ఉష్ణగ్రత మెదక్‌లో 21.3 డిగ్రీలు రిజిస్టర్ అయింది. ఇదే వాతావరణం మరో రెండు మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది.

# చినుకు పడితే రంగురాళ్ల వేట

కర్నూలు,

చినుకు పడిందంటే రైతులకే కాదు.. మరికొందరికి కూడా ఆనందమే. అక్కడి ప్రజలు వరుణుడి కరుణ కోసం రైతుల కంటే ఎక్కువగా ఎదురు చూస్తూ ఉంటారు. వరుణుడి రాక తమ జీవితాల్లో వెలుగును తీసుకొస్తుందని ఆశగా ఆకాశం వంక ఎదురు చూస్తూ ఉంటారు. చినుకు పడితే ఇక వారంతా రంగురాళ్ల వేటలో పడతారు. కర్నూలు జిల్లాతో పాటు దాని పరిసర ప్రాంత ప్రజలు. వారికి ఏమవసరం అంటే.. వజ్రాల దొరుకుతాయని ఓ నమ్మకం. గతంలోనూ ఇలా దొరికిన సందర్భాలు కోకొల్లలు. రెండు రోజులుగా తొలకరి జల్లులు కురవడంతో ఇక్కడి ప్రజలు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బవుతున్నారు. వెంటనే కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరికి వెళ్లి వజ్రాల అన్వేషణను ప్రారంభించారు.

# ఆస్తికోసం దారుణం

## తల్లీ కూతుళ్లను హత్య చేసిన దుండగుడు

ఖమ్మం,

ఖమ్మం జిల్లాలో దారుణం జరిగింది. ఆస్తి కోసం ఓ వ్యక్తి తన తల్లి, ఇద్దరు కూతుళ్లను హతమార్చాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తల్లాడ మండలం గోపాలపేట గ్రామానికి చెందిన పిట్టల వెంకటేశ్వర్లు తల తల్లితో పాటు ఇద్దరు కుమార్తెలను హత్య చేశాడు. తన పేరుపై ఆస్తి రాసివ్వలేదని కోపం పెంచుకున్న వెంకటేశ్వర్లు.. తల్లి పిచ్చమ్మ (60)ను గొంతు నులిమి హతమార్చాడు. అనంతరం ఇద్దరు కుమార్తెలు నీరజ (10), ఝాన్సీలను చంపి పరారయ్యాడు. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పొలం తన పేరుపై రాయాలని కొన్నేళ్లుగా తల్లిని వెంకటేశ్వర్లు వేధిస్తున్నట్లు సమాచారం. వెంకటేశ్వర్లు ఓ మహిళతో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ.. రెండేళ్ల క్రితం భార్యను హతమార్చినట్లు స్థానికులు చెబుతున్నారు.

# తిరుమలలో కొనసాగుతున్న రద్దీ

తిరుమల,

శ్రీవారి దర్శనానికి తిరుమలలో భక్తుల రద్దీ శనివారం కూడా కొనసాగింది. టోకెన్లు లేని భక్తులతో వైకుంఠం క్యూ కాంప్లెక్స్, నారాయణగిరి షెడ్లు నిండిపోయాయి. రింగు రోడ్డు మీదుగా శిలాతోరణం వరకు సుమారు 2 కిలోమీటర్ల వరకు క్యూలైన్లలో బారులు తీరారు. శ్రీవారి దర్శనానికి 24 గంటల సమయం పడుతోందని తితిదే ప్రకటించింది. భక్తులకు తాగునీరు, అన్నప్రసాదాలు, పాలు తదితర సౌకర్యాలను అధికారులు ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. తితిదే జేఈవో వీరబ్రహ్మం, డీప్యూటీ ఈవో హరీంద్రనాథ్, తితిదే భద్రతాధికారులు ఎప్పటికప్పుడు క్యూలైన్లను పర్యవేక్షిస్తూ ఇబ్బంది లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఈ రద్దీ మరికొన్ని రోజులు కొనసాగే అవకాశం ఉంది. ఎన్నికలు ముగియడంతో భక్తులు తిరుమల దర్శనానికి వస్తున్నారు. దీంతో రద్దీ పెరుగుతోంది.

# ఎపిలో రాక్షస రాజ్యం అంతం

## భారీ పోలింగ్ ద్వారా ప్రజాతీర్పు

## టీడీపీ అభ్యర్థి సీఎం రమేష్

తిరుమల,

తిరుమల శ్రీవారి దయ వల్ల ఏపీలో రాక్షస రాజ్యం పోయి రామ రాజ్యం రానున్నదని అనకాపల్లి టీడీపీ అభ్యర్థి సీఎం రమేష్ పేర్కొన్నారు. ఎన్నికల ఫలితాలకు ముందే ప్రజలు తీర్పు ఇచ్చారని అన్నారు. శనివారం ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో దుర్మార్గ పాలన పోయి.. రాష్ట్రానికి మేలు జరిగే విధంగా ఏపీలో భారీగా పోలింగ్ జరిగిందన్నారు. చాలా కాలం తరువాత పోలీసులు వారు సక్రమంగా విధులు వారు నిర్వర్తించారన్నారు. కొంత మంది పోలీసుల్లో ఇంకా మార్పు రావాల్సి ఉందని సీఎం రమేష్ తెలిపారు. పోలీసులు సక్రమంగా విధులు నిర్వర్తిస్తే వైసీపీ వాళ్ళ గుండెల్లో రైలు పరిగెడుతాయని పేర్కొన్నారు. ఏపీలో పోలీసుల రాజ్యం పోయి ప్రజల రాజ్యం వచ్చిందన్నారు. కేడర్‌ని ఉత్సాహ పరచ్చేందుకే జగన్ ఐప్యాక్.. బ్లూ ప్యాక్ అంటూ మభ్యపెడుతున్నాడన్నారని సీఎం రమేష్ పేర్కొన్నారు. ఇక ఇవాళ తిరుమల శ్రీవారిని దర్శించుకున్న వారిలో ఎంపీ సంతోష్ కుమార్, ఇన్ఫోసిస్ అధినేత సుధా నారాయణమూర్తి, చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ ఆర్టీసీ ఎండి సజ్జనార్ తదితరులున్నారు.

# సుచిత్ర పరిధిలో భూ వివాదం

## మంత్రి మరో 15మంది మధ్య తగవు

## భూమి తమదంటే తమదని వాదులాట

## కోర్టు తీర్పు తమకే అనుకూలమన్న 15మంది

## ఫెన్సింగ్ తొలగించేందుకు మల్లారెడ్డి అనుచరుల యత్నం

## ఉద్రిక్తత నేపథ్యంలో మల్లారెడ్డిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

మేడ్చల్,

మాజీ మంత్రి మల్లారెడ్డి వర్సెస్ 15 మంది మధ్య భూ వివాదం తారాస్థాయికి చేరింది. కోర్టు వివాదంలో ఉన్న తమ స్థలాన్ని కొందరు ఆక్రమించుకుంటున్నారంటూ మాజీ మంత్రి మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి కలిసి స్థలంలో వేసిన బారికేడ్లను తొలగించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేశారు. పోలీసులతో కూడా మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డిలు వాగ్వాదానికి దిగారు. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న రెండున్నర ఎకరాల భూమి తనదేనంటూ మల్లారెడ్డి వాదిస్తున్నారు. అందులో 1.11 ఎకరాల భూమి తమదంటూ మరో 15 మంది వాదనకు దిగారు. ఒక్కొక్కరం 400 గజాల చొప్పున గతంలో భూమి కొనుగోలు చేశామని సదరు 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. కోర్టు సైతం తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని వారు అంటున్నారు. కోర్టు ఆర్డర్ ఉన్నందున ఘటనా స్థలంలో ఎలాంటి గొడవలు చేయొద్దని ఇరువర్గాలకూ పోలీసులు సర్దిచెప్పారు. మాజీ మంత్రి మల్లారెడ్డి అనుచరులు తమను భయపెడుతున్నారని ఆ 15 మంది వ్యక్తులు చెబుతున్నారు. ఈ ఘటనతో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉద్రిక్తత నెలకొంది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82లో నెలకొన్న భూ వివాదంలో మాజీ మంత్రి మల్లారెడ్డికి, ఇతరులకు మధ్య వాగ్వాదం జరిగింది. అయితే తమ భూమిని కబ్జా చేస్తున్నారంటూ మల్లారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. భూమి చుట్టూ అక్రమంగా ఫెన్సింగ్ వేశారని.. దాన్ని తొలగించాలని తన అనుచరులను ఆదేశించారు. తనది, తన అల్లుడు రాజశేఖర్ రెడ్డికి సంబంధించిన స్థలాన్ని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. అయితే, మల్లారెడ్డి ఆదేశాలతో ఆయన అనుచరులు బారికేడ్లు, ఫెన్సింగ్ లను తొలగిస్తుండగా ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పోలీసులు రంగప్రవేశం చేసి ఇరువురికి సద్దిచెప్పేందుకు యత్నించారు. వివాదంలో ఉన్న భూమిలో ఘర్షణకు దిగొద్దని పోలీసులు మల్లారెడ్డి సహా, మరో వర్గానికి సద్దిచెప్పారు. అయితే, తన భూమిలో ఫెన్సింగ్ వేస్తే చూస్తూ ఎలా ఊరుకున్నారంటూ పోలీసులతో మల్లారెడ్డి, ఆయన అల్లుడు రాజశేఖర్ రెడ్డి వాగ్వాదానికి దిగారు. 'నాపై కేసు పెడితే పెట్టుకోండి. నా స్థలాన్ని నేను కాపాడుకుంటా' అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల ముందే మల్లారెడ్డి అనుచరులు ఫెన్సింగ్ తొలగించారు. కాగా, గతంలో ఈ భూమి తమదేనంటూ 15 మంది వచ్చారు. 400 గజాల చొప్పున 1.11 ఎకరాల భూమిని కొన్నామని.. కోర్టు తీర్పు కూడా తమకు అనుకూలంగా వచ్చిందని తెలిపారు. మాజీ మంత్రి అనుచరులు తమను బెదిరిస్తున్నారని 15 మంది ఆరోపిస్తున్నారు. అయితే, ఈ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్నందున సామరస్యంగా పరిష్కరించుకోవాలని పోలీసులు ఇరు వర్గాలకు సూచించారు. 14 ఏళ్ల కిందటే తాము ఈ ప్రాపర్టీ తీసుకున్నామని మాజీ మంత్రి మల్లారెడ్డి తెలిపారు. '2 ఎకరాల 10 గుంటల భూమికి సంబంధించి అన్నీ డాక్యుమెంట్లు ఉన్నాయి. అయితే, ఇదే సర్వే నెంబర్ లో తమకు భూమి ఉందంటూ కొందరు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించారు. 8 ఏళ్ల నుంచి కోర్టులో కేసు నడుస్తుంది. వారు 4 ఎకరాల 26 గుంటలు ఉన్నాయని చెబుతున్నారని.. డాక్యుమెంట్లు ఉంటే సర్వే చేయించుకోమని చెప్పాం. అయినా దౌర్జన్యంగా రాత్రికి రాత్రే మా భూమిలో షెడ్లు కూలగొట్టి ల్యాండ్ కబ్జా చేసేందుకు యత్నించారు. రౌడీలను పెట్టి దౌర్జన్యం చేయాలని చూస్తున్నారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశాం. మా భూమిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాం. అన్నీ డాక్యుమెంట్లు చెక్ చేసుకోవాలని చెప్పాం. దీనిపై కమిషనర్ కు సైతం ఫిర్యాదు చేస్తాం.' అని మల్లారెడ్డి చెప్పారు. అయితే భూ వివాదానికి సంబంధించి మాజీ మంత్రి మల్లారెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయన్ను పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ శ్రేణులు పోలీస్ స్టేషన్ కు భారీగా చేరుకోగా.. పోలీసులు వారిని నిలువరించారు.

# మేడిగడ్డ రిపేర్లలో ఆలస్యంగా నిర్ణయం

## వర్షాకాలం ముంచుకొస్తున్న వేళ సమయం వృధా

హైదరాబాద్,

ఎన్నికలతో పాటు, కొంత ఉదాసీనత కారణంగా మేడిగడ్డ వద్ద రోణ చర్యలకు ఆలస్యంగా అయినా నిర్ణయం తీసుకున్నారు. ఈయేడు త్వరగా రుతుపవనాలు వస్తాయని అంటున్నారు. మరో పక్షం రోజులే ఇందుకు గడువు ఉంది. వర్షాలకు ముందే మరమ్మత్తులు చేస్తేనే నీటిని ఎత్తి పోయడానికి అవకాశం ఉంటుంది. ఈ పదిహేను రోజుల్లో ఇది పూర్తవుతుందా అన్నదే అనుమానం. వర్షాకాలంలో మేడిగడ్డ బరాజ్ వద్ద చేపట్టాల్సిన రక్షణచర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నిపుణుల కమిటీ చేసిన మధ్యంతర సిఫారసులకు సంబంధించిన పనులను ఎల్‌అండ్‌టీ సంస్థ ప్రారంభించింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బరాజ్‌ల రక్షణకు చేపట్టాల్సిన సత్వర పనులపై ఇరిగేషన్‌శాఖ ప్రత్యేక నిపుణుల కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు తాజాగా ఈఎన్సీ జనరల్, ఈఎన్సీ (ఓఅండ్ఎం), సీఈ (సీడీవో), రామగుండం సీఈతో కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో ఏర్పాటయిన జ్యుడీషియరీ కమిషన్‌కు ఇప్పటివరకు 3 ఫిర్యాదులు మాత్రమే అందాయి. ప్రాజెక్టుపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించేందుకు కమిషన్ ప్రత్యేకంగా బాక్సులను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నెల 31 వరకు ఈ పక్రియ కొనసాగనుంది. ఫిర్యాదులు చేసేవారెవరైనా సరే సాక్ష్యాలతో అఫిడవిట్‌ను దాఖలు చేయాల్సి ఉంటుందని కమిషన్ స్పష్టం చేసింది. దీంతో ఫిర్యాదులు ఎక్కువగా రాలేదని తెలిసింది. కాగా కమిషన్ ఛైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్ జూన్ 6న రాష్ట్రానికి రానున్నారని సమాచారం.ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పనులను గడువులోగా పూర్తిచేయాలని సంబంధిత అధికారులు, ఏజెన్సీ



ప్రతినిధులకు రాష్ట్ర సాగునీటి పారుదలశాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జా ఆదేశాలు జారీ చేశారు. పనుల నిర్వహణలో ఎదురయ్యే సాంకేతిక సవాళ్లపై ఇప్పటికే ప్రత్యేకంగా కమిటీని వేయగా నివేదికను సైతం సమర్పించింది. ఈ నేపథ్యంలో మరోసారి ఎస్ఎల్‌బీసీ పనుల ప్రారంభంపై ఇరిగేషన్ సెక్రటరీ శుక్రవారం నిర్మాణ ఏజెన్సీలు, ఇంజినీర్ అధికారులతో చర్చించారు.బరాజ్‌లోని బ్లాక్-7లో 8 గేట్లను ఎత్తివేసేందుకు చర్యలు చేపట్టింది. వరద ప్రవాహాలకు అడ్డంకులు లేకుండా చూడాలని, అందుకు గేట్లను పూర్తిగా తెరచి ఉంచాలని, ఆటంకంగా మారిన ఇసుకమేటలు, రాళ్లను తొలగించాలని ఎన్‌డీఎస్ఏ కమిటీ సూచించింది. అందుకు సంబంధించిన పనులను చేట్టాలని బరాజ్ నిర్మాణ ఏజెన్సీకి ఇరిగేషన్‌శాఖ ఇటీవలనే ఆదేశాలను జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఏజెన్సీ మొత్తం 8 గేట్లలో ఇప్పటికే ఒక గేటును ఎత్తి పెట్టింది. మరో 2 మినహా మిగతా గేట్లను సైతం సాంకేతిక ఇబ్బందులు లేకుండానే ఎత్తే అవకాశముందని ఎల్‌అండ్‌టీ అధికారులు వెల్లడిస్తున్నారు. పగుళ్లు ఏర్పడిన 20వ పిల్లర్, దానిపక్కన ఉన్న పిల్లర్ గేట్లను ఎత్తడంలోనే జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉందని అభిప్రాయపడుతున్నది. బరాజ్‌కు దిగువన, ఎగువన పేరుకుపోయిన ఇసుక మేటలను తొలగిస్తున్నది. రాఫ్ట్ కింద ఉన్న రంధ్రాలను ఇసుక, సిమెంట్‌తో గ్రౌటింగ్ చేసేందుకు, షీట్ పైల్స్‌ను వేసేందుకు సైతం సంసిద్ధమైంది.

# ధాన్యం కొనుగోళ్లలో ఉదాసీనత

## కల్లాల్లో తడిసి ముద్దయిన ధాన్యం

## అన్నదాతల ఆందోళనపై కానరాని చర్యలు

## మంత్రి ఉత్తమ్ తీరుపై విమర్శల వెల్లువ

హైదరాబాద్,

అకాల వర్షాల కారణంగా తెలంగాణలో రైతులు తీవ్రంగా నష్టపోయారు,. కల్లాల్లోనే రోజుల తరబడి ధాన్యం. పడివుండడంతో వర్షాలకు తడిసి ముద్దయ్యింది. ధాన్యం సేకరణలో ప్రభుత్వం విఫలమ్యిందని అంటూ విమర్శలు వెల్లువెత్తుతున్న వేళ..తాజాగా పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ రాజీనామా డిమాండ్ తెరపైకి వచ్చింది. రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేసింది. ధాన్యం కొనుగోళ్లో మంత్రిఒ ఉత్తమ్ నిర్లక్ష్యం కారణంగానే రైతులు నష్టపోయారని బిజెపి పక్షనేత ఏలేటి మహేశ్వర రెడ్డి చేసిన డిమాండ్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ధాన్యం కొనుగోళ్లపై ఆరా తీయకపోగా... అధికారులను ప్రశ్నించి, పరుగు పెట్టించాల్సిన మంత్రి పట్టించరుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తాయి. ఞాష్ట్ర పౌరసరఫరాల సంస్థ నేతృత్వంలోనే ధాన్యం కొనుగోళ్ల పక్రియ కొనసాగుతున్నది. కొనుగోళ్లు మందకొడిగా సాగకుండా ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేయాల్సిన ఆ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పత్తా లేకుండా పోయారు. క్షేత్రస్థాయిలో ధాన్యం కొనుగోళ్లలో అనేక సవాళ్లు ఎదురవుతున్నాయి. వాటన్నింటిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, పరిష్కార మార్గాలను సూచిస్తూ, అధికారులను ముందుకు నడిపిస్తూ, కొనుగోళ్ల పక్రియ వేగవంతంగా పూర్తయ్యేలా చూడాల్సిన మంత్రి ఇప్పటివరకు ఒక్క సమీక్ష పెట్టిన దాఖలా లేకపోవడం గమనార్హం. సివిల్ సప్ల యి కార్పొరేషన్ అప్పులపై గతంలో హడా వుడిగా సమీక్షలు పెట్టిన మంత్రి కొనుగోళ్లు ప్రారంభమై 45 రోజులు గడుస్తున్నా ఒక్కసారి కూడా ఆ దిశగా చూసింది లేదు. వ్యవసాయశాఖ మంత్రి సమీక్షలు నిర్వహిస్తున్నా, సీఎం సైతం ధాన్యం కొనుగోళ్లపై అధికారులతో చర్చిస్తున్నా కూడా పౌర సరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్ మాత్రం ధాన్యం కొనుగోళ్ల ఊసెత్తకపోవడం చర్చనీయాంశంగా మారింది. దీంతో మంత్రి ఉన్నారా? లేరా? అన్న సందేహాలు వెలువడుతున్నాయి. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల పక్రియపై ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉదాసీనత ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా కల్లాల్లో ఎక్కడికక్కడ ధాన్యం తడిసి పోయింది. కురుస్తున్న వర్షాలతో ధాన్యం తడిసి రైతుల కళ్లల్లో ఏమీ చేయలేని దైన్యం కనిపిస్తున్నది. బోనస్ సంగతేమో కానీ ఉన్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వం సకాలంలో కొనడంలేదని రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సత్వరమే మద్దతు ధరతో తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు, రవాణా ఇలా అడుగడుగునా ప్రభుత్వ నిర్ల క్ష్యం స్పష్టంగా కనబడుతున్నది. ధాన్యం కొ నుగోళ్ల పక్రియ రోజుల తరబడి కొనసాగుతుండటంతో రైతన్నలు కల్లాల వద్దే పడిగాపులు కాస్తున్నారు. అనేక చోట్ల వర్షాలతో కల్లాల్లోని ధాన్యం తడిసిముద్దయితున్నది. ధాన్యాన్ని ఆరబెట్టడం, మళ్లీ తడిసిపోవడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఈ యాసంగిలో దాదాపు 75.40 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ధాన్యం సేకరణ కోసం ఆర్భాటంగా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 7,151 కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేసింది. నెలన్నర గడుస్తున్నప్పటికీ కేంద్రాల్లో 2,241 చోట్ల ధాన్యం కొనుగోళ్ల పక్రియనే ప్రారంభం కాలేదని తెలుస్తున్నది. ఇప్పటివరకు 27 లక్షల టన్నులు మా త్రమే.. అంటే దాదాపు సగానికి తక్కువనే కొనుగోలు చేశారని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి.



www.Praja Sangramam.com
ప్రజా సంగ్రామం
ప్రజల కోసం - ప్రతి అక్షరం
తెలుగు దిన పత్రిక
సినిమా
CINEMA



# కేన్స్ ఫిలిం ఫెస్టివల్‌లో తారల తళుక్కులు


## క్యాట్ వాక్‌తో ఆకట్టుకున్న ఐశ్వర్య..ఊర్వశి రౌతాల

అంతర్జాతీయ చలన చిత్రోత్సవాల్లో ఫ్రాన్స్‌లో జరిగే కేన్స్‌కు ప్రత్యేకత ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎందరో సినీ తారలు ఈ కార్యక్రమంలో పాల్గొని రెడ్ కార్పెట్‌పై సందడి చేస్తుంటారు. ప్రస్తుతం 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ అట్టహాసంగా జరుగుతోంది. ఈ వేడుకల్లో బాలీవుడ్‌కు చెందిన పలువురు స్టార్స్ సందడి చేస్తున్నారు. కేన్స్ ఫిలం ఫెస్టివల్‌లో మన తారలు తళుక్కుమన్నారు. ఇద్దరు తారలు తమ అందాల ఆరబోతతో ఆకట్టుకున్నారు. ఇందులో మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్య రాయ్ బచ్చన్ తళుక్కుమన్నది. కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఆ బ్యూటీ క్యాట్‌వాక్ చేసింది. మెగాలోపోలిస్ ఫిల్మ్ కోసం ఆమె రెడ్‌కార్పెట్‌పై జిగేల్మన్నది. ఫాల్గుణి అండ్ షేన్ పీకాక్ డిజైనర్లు రూపొందించిన బ్లాక్ గౌన్‌లో ఐశ్వర్య దర్శనమిచ్చింది. గత రెండు దశాబ్దాల నుంచి కేన్స్ ఫెస్టివల్‌లో ఐశ్వర్య.. ఫిల్మ్ లవర్స్‌ను థ్రిల్ చేస్తూనే ఉన్నది. త్రీడీ మెటాలిక్ ఎలిమెంట్స్ ఉన్న మోనోక్రోమ్ గౌన్‌లో ఐశ్వర్య కనిపించారు. అయితే ఐశ్వర్య కుడి చేతికి ఇటీవల గాయమైంది. అయితే ఏ కారణం చేత ఆమెకు గాయమైందో తెలియదు. కానీ చేతి కట్టుతోనే ఆమె క్యాట్‌వాక్‌లో పాల్గొన్నది. ఐశ్వర్య కూతురు ఆరాధ్య కూడా ఫిల్మ్ ఫెస్టివల్‌లో కనిపించింది. కియారా అద్వానీ, సోభితా దూళిపాళ, ఆదితి రావు హైదరీతో పాటు ఇతర బాలీవుడ్ నటీనటులు కేన్స్‌లో దర్శనమిచ్చారు.

# ప్రభాస్ పోస్ట్‌పై అభిమానుల తర్జనభర్జలు

## ఆ ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్ల ఆసక్తి

టాలీవుడ్ స్టార్ హీరో ప్రభాస్ పెట్టిన ఇన్‌స్టా పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. చాలా అరుదుగా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఆయన ఓ ఆసక్తికర పోస్ట్ పెట్టారు. దీంతో అది టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది. 'డార్లింగ్స్.. ఎట్టకేలకు మన జీవితంలోకీ ఓ ప్రత్యేక వ్యక్తి రాబోతున్నారు. వెయిట్ చేయండి' అంటూ రాసుకొచ్చారు. ఈ పోస్ట్‌లో చెప్పిన ప్రత్యేక వ్యక్తి ఎవరంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. దానికి సంబంధించిన స్క్రీన్ షాట్‌ను ఫ్యాన్స్ ఎక్స్‌లో షేర్ చేస్తున్నారు. ఆయన నటిస్తోన్న 'కల్కి' సినిమాలో కమల్ హాసన్ లుక్ రిలీజ్ చేయనున్నట్లు టాక్. ఈ సినిమా ప్రమోషన్స్ కోసమే ఈ పోస్ట్ పెట్టినట్లు సమాచారం. తనకు కమల్ హాసన్ అంటే ఎంత ఇష్టమో ప్రభాస్ ఇప్పటికీ చాలా సార్లు చెప్పారు. ఆయన ఈ సినిమాలో భాగమైనట్లు వెల్లడించినప్పుడు కూడా ఆనందంతో పోస్ట్ పెట్టారు.. 'నా హృదయంలో శాశ్వతంగా నిలిచిపోయే క్షణం. కమల్ హాసన్ లాంటి లెజెండరీ నటుడితో కలిసి పనిచేయడం నాకు దక్కిన గౌరవంగా, అదృష్టంగా భావిస్తున్నా' అని అన్నారు. ఇప్పుడు కూడా ఆయన కోసమే ప్రభాస్ ఈ పోస్ట్ పెట్టినట్లు అర్థమవుతోంది. మరికొందరు మాత్రం ఆయన పెళ్లి గురించి పెట్టారని చర్చించుకుంటున్నారు. ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రానున్న సైన్స్ ఫిక్షన్ థ్రిల్లరే 'కల్కి 2898 ఏడీ. ఇందులో కమల్‌హాసన్ ప్రతినాయకుడి పాత్ర పోషిస్తున్నారు. ప్రభాస్‌కు జోడీగా దీపిక పదుకొణె నటిస్తుండగా పశుపతి, దిశాపటానీ కీలక పాత్రల్లో కనిపించనున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.



# ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్ మూవీ

## చిత్రానికి డ్రాగన్ పేరు పెట్టినట్లు వైరల్

ప్రశాంత్ నీల్ - ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఓ సినిమా రానున్న సంగతి తెలిసిందే. ఈ సినిమాను అధికారికంగా ప్రకటించి చాలా నెలలు అవుతోంది. అప్పటి నుంచి దీనిపై ఎలాంటి అప్‌డేట్ లేకపోవడంతో ఫ్యాన్స్ మూవీ టీమ్‌ను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో ఓ వార్త సోషల్ మీడియాలో షేర్ అవుతోంది. 'ఎన్టీఆర్31'వర్కింగ్ టైటిల్‌తో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోన్న ఈ చిత్రానికి 'డ్రాగన్' పేరు ఖరారు చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ పేరుతో కొన్ని పోస్టర్లు ఎక్స్‌లో దర్శనమిస్తున్నాయి. అక్టోబర్‌లో ఈ భారీ బ్జడెట్ మూవీ పట్టాలెక్కనున్నట్లు సమాచారం. ప్రశాంత్ నీల్ ఈ చిత్రాన్ని కూడా రెండు భాగాలుగా తెరకెక్కించాలని భావిస్తున్నారట. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన రానున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఇక ప్రస్తుతం అటు ప్రశాంత్ నీల్ , ఇటు ఎన్టీఆర్ ఇద్దరూ వేర్వేరు సినిమాలతో బిజీగా ఉన్నారు. ప్రశాంత్ నీల్ 'సలార్2' పనుల్లో మునిగిపోయారు. ఎన్టీఆర్ 'దేవర' షూటింగ్‌లో ఉన్నారు. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న యాక్షన్ డ్రామా ఇది.







# రాజమౌళి, మహేశ్‌బాబుల కాంబో

## క్రేజీ ప్రాజెక్ట్‌పై ర్యూమర్స్..నమ్మవద్దన్న సంస్థ

స్టార్ డైరెక్టర్ రాజమౌళి దర్శకత్వంలో అగ్ర కథానాయకుడు మహేశ్ బాబు ఓ సినిమాలో నటించనున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్ ఎప్పుడు మొదలవుతుందా అని సినీ ప్రియులంతా ఎదురు చూస్తున్నారు. దీనికి సంబంధించిన చిన్న విషయం బయటకు వచ్చినా అది క్షణాల్లో వైరల్‌గా మారుతోంది. తాజాగా ఈ ప్రాజెక్ట్ కాస్టింగ్ గురించి ఓ వార్త సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతుంది. దీనిపై నిర్మాణ సంస్థ క్లారిటీ ఇస్తూ నోట్ రిలీజ్ చేసింది. 'రాజమౌళి–మహేశ్‌బాబు ప్రాజెక్ట్‌కు సంబంధించిన నటీనటుల ఎంపికపై రకరకాల వార్తలు వస్తున్నాయి. కొన్ని ఆంగ్ల వెబ్‌సైట్స్‌లో వెలువడిన కథనాలు మా దృష్టికి వచ్చాయి. కాస్టింగ్ డైరెక్టర్ వీరేన్ స్వామి సినిమాలో భాగమైనట్లు రాశారు. అందులో నిజం లేదు. ఈ మూవీకి సంబంధించి ఏ అప్‌డేట్ అయినా మేమే ఇస్తాం. ప్రొడక్షన్ హౌస్ నుంచి వచ్చే అధికారిక ప్రకటనను తప్ప మరే ఇతర అప్‌డేట్‌లను నమ్మొద్దు' అని శ్రీ దుర్గ ఆర్ట్స్ పేర్కొంది. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్‌కు 'మహారాజ్' అనే టైటిల్‌ను ఫిక్స్ చేసినట్లు కూడా వార్తలు వచ్చాయి. ఇందులో ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ హీరోయిన్‌గా, హాలీవుడ్ ప్రముఖ నటుడు క్రిస్ హెమ్స్‌వర్త్ కీలకపాత్ర పోషించనున్నారని కూడా జోరుగా ప్రచారమవుతోంది. మరోవైపు మహేశ్‌బాబు కూడా ఈ సినిమా కోసం సిద్ధమవుతున్నారు. తన లుక్‌ను కూడా మార్చుకున్నారు.

## ప్రజా సంగ్రామం పత్రిక ఎఫెక్ట్

# వాటర్ ప్లాంట్‌ను పరిశీలించిన అధికారులు



**పెన్ పహాడ్ మే 18 ప్రజాసంగమం:**

మండల పరిధిలోని లింగాల గ్రామంలో నీటి శుద్ధి కేంద్రం నీటి శుద్ధి కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తం అనే వార్త కథనం పత్రికలో శనివారం ప్రచురింపబడడంతో స్పందించిన అదికారులు ఎంపిడిఓ వెంకటేశ్వర్ రావు, ఎంపివో నరేష్,ఆర్ ఢబ్లు ఎస్ ఏఈ శ్రీనివాస్ గ్రామంలోని వాటర్ ప్లాంట్ ను సందర్శించి స్థానిక కార్యదర్శి రమేష్ నాయక్ ను సమస్యను అడిగి తెలుసుకోగా ప్లాంట్ ఏర్పాటు చేసిన స్కీం బోరు లో నీరు అందకపోవడంతో ఇబ్బంది తలెత్తిందని తెలియజేయగా వాటర్ ప్లాంట్ కు మిషన్ భగీరథ నీటిని సరఫరా చేసి ప్లాంట్ వద్ద నిరంతరం శుద్ధ జలాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ధారాత్తు రమేష్ నాయక్, గ్రామపంచాయతీ సిబ్బంది నాగరాజు, శ్రీనివాస్, వెంకటయ్య ,నారాయణ, సైదులు, తదితరులు పాల్గొన్నారు...

# భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడాలి:శాస్త్రవేత్త ఎ. కిరణ్





**పెన్ పహాడ్ మే 18 ప్రజా సంగ్రామం:**

భూసార పరీక్ష ఆధారంగా రైతులు ఎరువులను వాడాలని కృషి విజ్ఞాన్ కేంద్ర గడ్డపల్లి మృతిక శాస్త్రవేత్త ఏ కిరణ్ కోరారు శని వారం మండలంలోని మాచారం ఆవాసం అనిరెడ్డిగుడెం గ్రామంలో భూసార పరీక్ష కు మట్టి నమూనా సేకరించే విధానం పై అవగాహణ కార్యక్రమం నిర్వహించి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒక్కసారైన ప్రతి రైతు తమ భూమి యొక్క మట్టి నమూనాను సేకరించి భూసార పరీక్ష చేయించుకుని దానికి అనుగుణంగా ఎరువులు వాడాలని తెలిపారు. ఎండాకాలం తొలకారి వర్షాలకి వేసవి దుక్కులు చేసుకొని పశువుల ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు వేసుకున్నట్లయితే భూసారం పెరుగుతుందని తెలిపారు. తర్వాత రైతులకు మట్టి నమూనా సేకరించే విధానాలను వివారించారు. రైతులు తమ యొక్క మట్టి నామునాలను లను సేకరించి కే వి.కే గడ్డిపల్లి నందు ఇచ్చినట్లయితే రైతులకు భూసారా ఆరోగ్య పత్రాలను అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కే . వి.కే శాస్త్ర వేత్త డి . ఆదర్శ్, కే.వి.కే సిబ్బంది బచ్చు వెంకటేశ్వర్లు, జి.సంతోష్ రైతులు పి.జనయ్య బి. రామయ్య, బి.లింగయ్య, బి. సోములు వి సైదులు,వి. దేవయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19న జరిగే బిఆర్ఎస్ పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలి

**తిరుమలగిరి మే 18ప్రజా సంగ్రామం**

ఈనెల 19న తిరుమలగిరి మున్సిపల్ పరిధిలోని శుభమస్తు ఫంక్షన్ హాల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలని బి ఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు సంకేపల్లి రఘునందన్ రెడ్డి కోరారు, శనివారం ఆయన మున్సిపల్ కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ నివాసం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు ఈనెల 27న జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు ఇందుకోసం తిరుమలగిరి తోపాటు నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంత కండ్ల జగదీశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ తో పాటు ఎమ్మెల్సీ అభ్యర్థిఏనుగుల రాకేష్ రెడ్డి హాజరుకానున్నారని అన్నారు ఈ సమావేశానికి మండల పరిధిలోని అన్ని గ్రామాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు పట్టభద్రులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో బి ఆర్ఎస్ పార్టీ తిరుమలగిరి మండల శాఖ ప్రధాన కార్యదర్శి తెడ్డు భాస్కర్ జిల్లా నాయకులు దుపటి రవీందర్ మాజీ గ్రంథాలయ చైర్మన్ మోడపూ సురేందర్ మాజీ సర్పంచులు ధరావత్ దేవా నాయక్, యాకోబు నాయక్ ఎర్ర గణేష్ కందుకూరి బాబు గిలకత్తుల నాగరాజు కారు పోతుల నరేష్ ఎర్ర గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# రెండు యూనివర్సిటీలకు మాదిగ ప్రొఫెసర్లను వీసీలుగా నియమించాలి

### ఉస్మానియా యూనివర్సిటీ లేదా జేఎన్టీయూ వీసీ పదవిని మాదిగలకు కేటాయించాలి

### ఉన్నత విద్యామండలి చైర్మన్ గా మాదిగలను నియమించాలి

### – కొమ్ము శేఖర్ మాదిగ ఎంఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి




**హైదరాబాద్, ప్రజా సంగ్రామం**

తెలంగాణ రాష్ట్రంలోని 10 యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించడం కోసం ప్రభుత్వం సెర్చ్ కమిటీలను ఏర్పాటు చేసిన సందర్భంగా... తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రొఫెసర్లను రెండు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లుగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని ఎంఎస్ఎఫ్ గా కోరుతున్నాం..ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజి ప్రాంగణంలో ఎంఎస్ఎఫ్ ముఖ్యుల సమావేశం ఓయూ అధ్యక్షులు మంద రాజు మాదిగ అధ్యక్షతన జరుగగా ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ పై విధంగా మాట్లాడారు.107 సంవత్సరాల చరిత్ర కలిగిన ప్రతిష్టాత్మకమైన ఉస్మానియా యూనివర్సిటీకి గత సమైక్యాంధ్ర పాలకుల నుండి మొదలుకొని స్వరాష్ట్రమైన ప్రత్యేక తెలంగాణలో కేసీఆర్ పరిపాలనలో కూడా మాదిగలపై వివక్ష చూపి వీసీలుగా నియమించకుండా పాలన పరమైన పదవుల నియామకాల్లో అణచివేచే ధోరణితో వ్యవహరించారన్నారు51 సంవత్సరాల చరిత్ర కలిగిన జేఎన్టీయూ హైదరాబాదులో కూడా ఇప్పటివరకు ఒక్క దళితుడిని/మాదిగలను నియమించకపోవడం చూస్తే అడ్మినిస్ట్రేటివ్ పదవుల నియామకాల్లో కూడా అంటరానితనం,వివక్ష చూపినట్లుగా చాలా స్పష్టంగా అర్థం అవుతుంది అన్నారు.పరిపాలన అనుభవం, సీనియారిటీ, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు అన్ని అర్హతలు కలిగి ఉన్న మాదిగ ప్రొఫెసర్లను తెలంగాణలోని ప్రధాన యూనివర్సిటీలైన ఉస్మానియా యూనివర్సిటీ లేదా జేఎన్టీయూ హైదరాబాదుకు వైస్ ఛాన్సలర్ గా నియమించాలని తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి గారిని డిమాండ్ చేస్తున్నాంనాటి ఉమ్మడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఉన్నత విద్యా మండలిలో మాదిగలకు కనీసం ప్రాతినిధ్యం కల్పించకపోవడం బాధాకరమన్నారు.. ప్రభుత్వం వెంటనే తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా మాదిగలను నియమించాలని కోరారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జరిగిన ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం ఆట ఆడే దగ్గర, పాట పాడే దగ్గర, జైళ్లకు వెళ్లే దగ్గర, ప్రాణ త్యాగాలు చేసే దగ్గర, ఉద్య మాన్ని సజీవంగా నడిపించడం కోసం వ్యూహకర్తలుగా, ప్రధాన ఉపన్యాసకులుగా ఉన్న వాళ్లలో మాదిగ కులానికి చెం దిన ప్రొఫెసర్లు,విద్యార్థులు ప్రజలే ముందు వరుసలో ఉన్న విషయాన్ని గమనించాలన్నారు. మాది ప్రజా పాలన అని చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు గత పాలకుల వలె వివక్ష చూపకుండా, అణచివేసే ధోరణితో కాకుండా మాదిగలకు పాలనాపరమైన అడ్మినిస్ట్రేటివ్ నియామకాల్లో సముచితస్థానం కల్పించి సామాజిక న్యాయం చేయాలన్నారుప్రకృతి నాకు సహకరిస్తుంది అని చెప్పున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు మాదిగలకు ఎంపీ,ఎమ్మెల్యే సీట్ల కేటాయింపులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా మీరు చేసిన అన్యాయాన్ని ప్రతి మాదిగ బిడ్డ గమనించారని.. కాబట్టి త్వరలో నియమించబోయే ఉపకులపతుల నియామకాల్లో మాదిగలకు ప్రధాన భాగస్వామ్యం కల్పించాలని..లేకపోతే ఆ ప్రకృతి కూడా మీకు సహకరించదనీ ..మాదిగలపై వివక్ష చూపి అణచివేసిన వారు రాజకీయంగా మూల్యం చెల్లించు కున్నారన్నారు.మీ రాజకీయ ఎదుగుదలలో అండగా ఉన్న మాదిగలకు ముఖ్యమంత్రిగా మీరు మాదిగ లకు ఉప కులా లకు న్యాయం చేసి రుణం తీర్చుకోవాలన్నారుఈ కార్యక్రమ ంలో.... ఎంఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు మంద రాజు మా దిగ, గుండాల రవితేజ మాదిగ, బొల్లికొండ వేణు మాదిగ, కోల హరీష్ మాదిగ, సంతోష, రవి, ప్రదీప్, రమేష్ మాదిగ, నవీన్ మాదిగ, రామకృష్ణ మాదిగ,సైదులు పాల్గొన్నారు.

# ఉచిత మెడికల్ క్యాంప్‌కు విశేష స్పందన

## 250 మందికి వైద్య పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు




**పెన్ పహాడ్ మే 18 ప్రజా సంగ్రామం:**

మండల పరిధిలోని లింగాల గ్రామంలోస్వయంకృషి సొసైటీ%ఉ% ది రైట్ వే ఆఫ్ గ్లోబల్ ఆర్గనైజేషన్ కామినేని హాస్పిటల్ నార్కెట్పల్లి వారి సౌజన్యంతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దొంగరి గోపికృష్ణ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ఉచిత మెడికల్ క్యాంపుకు విశేష స్పందన లభించింది ఈ సందర్భంగా గ్రామానికి చెందిన 250 మందికి ఉచిత జనరల్ పరీక్షలు నిర్వహించి ఆపరేషన్ అవసరమైన 72 మంది ని ఆపరేషన్ల కోసం సిఫారసు చేసినట్లు ఆ సంస్థ జనరల్ మేనేజర్ గడ్డం సాంబశివరావు తెలిపారు ఈ సందర్భంగా దొంగరి గోపికృష్ణ మాట్లాడుతూ గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించటం అభినందనీయమని అందుకు గ్రామ ప్రజలు వారికి రుణపడి ఉంటారని అన్నారు గ్రామంలో సేవా దృక్పథంతో రోగులకు గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు ముందు వచ్చిన స్వయంకృషి సంస్థ ను, అందుకు సహకరించిన దొంగరి గోపికృష్ణను గ్రామ ప్రజలు ప్రశంసించారు ఈ కార్యక్రమంలో స్వయంకృషి సంస్థ జనరల్ మేనేజర్ గడ్డం సాంబశివరావు,డైరెక్టర్ గుద్దేటి శామ్యూల్, చీఫ్ కోఆర్డినేటర్ జిల్లేపల్లి జాషువా, బిక్కుమల్ల అంజన్, నాయకులు జూకురి గాంధీ, దొంగరి రత్నమాల,సుంకరి గౌతమి,పాల్వాయి ప్రభాకర్, నల్లపు శ్రీనివాస్, రణపంగ విద్యాసాగర్, రణపంగ దుర్గయ్య, సైదులు, శేఖర్, కృష్ణయ్య, లొడంగి నాగేష్, ఎరమాద శంకర్, రణపంగ చరణ్ రాజ్, రాములు, డాక్టర్లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు...




# ఆకతాయిలకు అడ్డగా జిమ్ సెంటర్....!

### సమీపంలోనే బెల్ట్ షాఫ్

### రాత్రి వేళల్లో మత్తు పానీయాలతో దర్శనమిస్తున్న ఆగతాయిలు

### పట్టింపులేని అధికారులు

### అస్తవ్యస్తంగా మారిన జిమ్ కేంద్రం

**పెన్ పహాడ్ మే 18 ప్రజా సంగ్రామం:**

మండల కేంద్రంలోని గ్రంథాలయం, అంగన్వాడి సెంటర్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటుచేసిన జిమ్ సెంటర్ ఆకతాయిలకు అడ్డగా మారింది...! మత్తు పానీయాలకు బానిసలైన కొందరు వ్యక్తులు ఈ జిమ్ సెంటర్లో మత్తు పానీయాలు స్వీకరిస్తూ అనంతరం ఖాళ్లి సీసాలను ఇష్టారీతిలో పడవేయడంతో లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన జిమ్ కేంద్రం అస్తవ్యస్తంగా మారింది దీంతోపాటు జిమ్ కేంద్రానికి





సమీపంలోనే బెల్ట్ దుకాణం ఏర్పాటు చేయడంతో ఆకతాయిలకు ఆడింది ఆట... పాడింది పాటగా మారింది ఆరోగ్యపరంగా జిమ్ కేంద్రానికి విచ్చేస్తున్న సందర్శకులకు ప్రతి ఉదయం ఖాళీ మద్యం సీసాలు అస్తవ్యస్తంగా దర్శమిస్తున్నాయి దీంతోపాటు మద్యం మత్తులో ఈ ఆకతాయిలు రాత్రి వేళల్లో ఎలా ప్రవర్తిస్తారో తెలియక స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు జిమ్ము సెంటర్ ను గత ప్రభుత్వం ఏర్పాటు చేయగా వాటి నిర్వాణ బాధ్యతను గ్రామపంచాయతీ అధికారులు తీసుకోవాల్సి ఉండగా వాటిని పట్టించుకోకపోవడంతో పాటు ప్రతిరోజు జిమ్ము కేంద్రాన్ని శు భ్రపరచడంలో కూడా విఫలమయ్యారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రజలు ఆరోగ్యాలు మెరుగుపరుచుకోవడానికి ఏర్పాటు చేసిన ఈ జిమ్ము కేంద్రాన్ని ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు...



EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY SAGARAPU PRASAD......PRINTED AT GCC DIGITAL PRINTS SHOPNO 5, GROUND FLOUR 9-40, LALITHA NAGAR,DILSUKH NAGAR RANAGA REDDY DIST, HYDERABAD500060.PUBLISHED AT PRASAD SAGARAPU HNO.4-9-77/2 LBC/P6 LAXMI BHAVANI COLONY,BAGH HYATH NAGAR,RANAGA REDDY, HYDERABAD-501505, EDITOR PRASAD SAGARAPU...RNI TITLE CODE TELTEL/2023/85127,MEIL ID ...Praja sangramam2023@Gmail.com TELANGANA,ANDHRA PRADESH.. PH 9959818159...